సంపుటం 11 సంచిక 347 100985 స్థాపితం 1925 రిజిష్టరు నంబరు 45

గోలకొండపత్రిక

29-12-1958 హైదరాబాద్ సోమవారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ. 4 పేజీలు నయాపైసలు

జపానులో అగ్నిప్రమాదం: 7 వేల మందికి నిరాశ్రయత

టోకియో, డిసెం 28: దక్షిణ జపాన్‌లోని ఒకచిన్న రేవుగా ఉన్న కమామి ద్వీపంలోని కోనియా అనుచోట ఘోరమైన అగ్ని ప్రమాదం సంభవించి 1500 ఇండ్లు దగ్ధమైనందున 7 వేల మంది నిరాశ్రయులయ్యారు. ఈ ప్రమాదంలో 10 మంది గాయపడ్డారని తెలుస్తున్నది. అగ్నిప్రమాదంలో నష్టపోయిన ఆస్తి విలువ 50 మిలియన్ యెన్నులుంది (అంటే 5 లక్షల పౌండ్ల స్టెర్లింగు).

యు. పి, పంజాబ్, ఢిల్లీల్లో భూకంపం

న్యూఢిల్లీ, డిసెం 28

ఢిల్లీలోను, యు. పి, పంజాబ్ రాష్ట్రాల్లోని కొన్ని పట్టణాలలోను యీవేళ ఉదయం 11 గంటలు దాటిన తరువాత కొన్ని నిముషాలపాటు భూకంపం సంభవించింది. అంబాలా, ఢిల్లీ, సిమ్లాలలో యీ భూకంపంగా కొద్దిపాటిగానే ఉన్నప్పటికీ యు పి లోని అల్మోరా, డెహ్రాడూన్‌లలో తీవ్రంగానే ఉన్నట్లు తెలిసింది. ప్రాణనష్టం, ఆస్తి నష్టం మాత్రంలేదు. పైగా టాల్, రాణిఖేట్, లక్నోల్లో కూడా అదేసమయంలో భూమి కంపించింది.

వచ్చే యేడాది రాష్ట్రప్రణాళిక కోసం అదనంగా 45 లక్షలు

నైల్ నదిపై అశ్వాన్ డామ్ నిర్మాణం

ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు రష్యాచే 400 మిలియన్‌ల రూబుల్స్ సహాయం

కైరో, డిసెం 28

నైల్ నదీ జలాల విస్తృతంగా ఉపయోగంలోనికి తెచ్చుటకు ఉద్దేశింపబడిన అశ్వాన్ డాం నిర్మాణపు తొలిదశను పూర్తి చేయుటకుగాను రష్యా ఐక్య అరబ్ రిపబ్లిక్ నాలుగు వందల మిలియన్ రూబుల్‌ల ఋణాన్ని ఇచ్చుటకు అంగీకరించినది.

సోవియట్ రష్యా యునైటెడ్ అరబ్‌లమధ్య ఈ సందర్భంగా ఒక ఒప్పందం చేసుకొనబడినది. ఈఋణపు పై పాలీనా రెండున్నరశాతం వడ్డీ ఉండగలదు.

యు ఎస్.ఎస్.ఆర్. విదేశ ఆర్థిక వ్యవహారాల డిప్యూటీ డైరెక్టర్ పావెల్ నికైలెవ్ అరబ్ రిపబ్లిక్ ప్రధాన ఉపాధ్యక్షుడు మార్షల్ అబ్దుల్ హాకీం అమీర్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. నాలుగు సంవత్సరాలలో ఈ డామ్ తొలిదశ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇందుకు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ మరియు రష్యా ప్రతినిధులచే ఏర్పరచబడే కమిటీ బాధ్యత వహించి పనిచేయించుటకు అంగీకారం కుదిరినది.

ముగ్గురు జపాన్ మంత్రుల రాజీనామా

టోకియో, డిసెంబరు 28

జపాన్‌లో అధికార పక్షమైన లిబరల్ డెమాక్రటిక్ పార్టీ పవర్ నిర్మాణానికి తమ పూర్తికాలాన్ని శక్తిని వినియోగించుటకు ముగ్గురు జపాన్ మంత్రులు గతరాత్రి రాజీనామా ఇచ్చారు.

.....

ధన్‌రాజ్ మిల్సు వ్యవహారాల విచారణకు ఉత్తర్వు

న్యూఢిల్లీ, డిసెంబర్ 28

పరిశ్రమల అభివృద్ధి మరియు క్రమబద్ధీకరణ చట్టాన్ని అనుసరించి ధనరాజ్ మిల్స్ [ప్రయివేట్] లిమిటెడ్ బొంబాయి వ్యవహారాల విచారణకు భారత ప్రభుత్వం ఉత్తర్వు చేసినది.

ఈ విచారణ కమిటీకి చైర్‌మన్ పి ఎన్. భట్టా కార్యదర్శి, ఆర్.జి. చందోర్కర్.

డెహ్రాడూన్‌లో అంధ బాలలకు నమూనా పాఠశాల

1959 జనవరి 4వ తేదీన ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిసెం 28

భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ 1959 జనవరి 4వ తేదీన డెహ్రాడూన్‌లో అంధబాలలకు ఒకనమూనా పాఠశాలను నెలకొల్పనున్నది. అంధులకు యిక్కడ ఒక జాతీయ కేంద్రాన్ని నెలకొల్పడానికి రూపొందించిన ఒక పెద్ద పథకంలో యిదొక భాగం. ఈ పాఠశాల స్థాపనలో యిక్కడి జాతీయ కేంద్రం పటిష్ఠం కాగలదు. జాతీయ బ్రైయిలీగ్రంథాలయశాఖను నెలకొల్పితే యీకేంద్రానికి అన్ని హంగులు సమకూరగలవు.

ఈ నమూనా పాఠశాల త్వరలోనే అంధ బాలబాలికలకు అన్ని హంగులు గల సెకండరీ పాఠశాలగా అభివృద్ధి చెందగలదు. అధ్యాపక శిక్షణశాఖ కూడా ఈ పాఠశాలలో ఏర్పాటవుతుంది. ప్రస్తుతానికి కిండర్ గార్డెన్, ప్రైమరీ సెక్షన్లు ఏర్పాటు చేస్తారు. 5 నుంచి 11 సంవత్సరాలలోపు వయస్సుగల అరేధ బాలలకు యిందులో ప్రవేశం ఉంటుంది.

1959 జనవరి 4వ తేదీ అంధులకు అతి ముఖ్యదినం. ఆ రోజున లూయీ బ్రెయిలీ 150 వ జన్మదినం. ఈయన అంధుడు, ఫ్రెంచి వారుడు. అంధులు విద్యాభ్యాసం చేయడానికి యీయన ఒక ప్రత్యేక విధానాన్ని కనిపెట్టారు. దానిని ఆయన పేరుమీదుగా బ్రెయిలీ పద్ధతి అని పిలుస్తారు. కేంద్ర విద్యాశాఖ ఉపసలహాదారు డాక్టరు ఆర్. కె. ఖాన్ యీ పాఠశాలకు ప్రారంభోత్సవం చేస్తారు

టెక్నీషియన్‌లకై శిక్షణా సంస్థలు

నెలకొల్పాలని శ్రీ ఠాకర్ సలహా

బొంబాయి, డిసెం 28

మన దేశంలో పారిశ్రామిక విస్తరణకు అవసరమైన సాంకేతికులను తయారు చేయడానికి, టెక్నీషియన్‌లకు ఆచరణాత్మకమైన శిక్షణను ఇచ్చుటకుగాను ప్రయోగ పూర్వకముగా ట్రైనింగ్ సంస్థల ఏర్పాటు చేయడం తగునని భారత ప్రభుత్వ శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనల కౌన్సిల్ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ ఎమ్. ఎస్. ఠాకర్ సలహా ఇచ్చారు.

మెకానికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ 37 వ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ ఠాకర్ తగిన అనుభవంగల యోగ్యులయిన టెక్నీషియన్‌ల కొరత మనకు చాలకలదని ఇట్టి శిక్షణా సంస్థల నెలకొల్పడం వల్ల పరిశ్రమల విస్తరణకు చాలా లాభం కలుగగలదని సూచించారు.

for Beautiful SAREES Visit FASHIONS PARK LANE, SECUNDERABAD. Phone 9258

అన్నిరకముల ఎలక్ట్రిక్ మోటార్లు



వివిధములైన హార్స్ పవర్లలో

చందూలాల్ టి. పారిఖ్

ప్రయివేట్ లిమిటెడ్.

సికింద్రాబాద్ – నిజామాబాద్ – వరంగల్.

పేకమిటీ సిఫార్సులు తెలంగాణ ఉద్యోగులకు "ఎండమావులు"

అయినా మొత్తంమీద సరైన చర్యగానే ఉన్నట్లు ఐ. ఎన్. టి. యు. సి. అభిప్రాయం

హైదరాబాద్, డిసెం 28

పేకమిటీ నివేదికలో గల సిఫార్సుల మూలంగా తెలంగాణ ఉద్యోగుల ఆశలేమీ తీరకపోయినప్పటికీ మొత్తంమీదచూస్తే సరైన చర్యగానేతోస్తుందని రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. కార్యవర్గం యీవేళ ఒక తీర్మానంలో అభిప్రాయం వెల్లడించింది కేంద్ర రాష్ట్ర ఉద్యోగులమధ్య వ్యత్యాసాలుండడం ఘోరమనీ, వాటిని తొలగించాలనికూడా ఐ. ఎన్. టి యు. సి. కార్యవర్గం కోరింది.

ఈ సమావేశానికి రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రయివేటు పరిశ్రమలలో హనుమంతరావు కమిటీ సిఫార్సులు అమలుజరుపబడేట్లు ప్రభుత్వం చర్యలు గైకొనాలనికూడా యీ సమావేశములో తీర్మానించబడింది. ఆ సిఫార్సుల ప్రకారము నిజంగా వర్కర్లకు ఇవ్వజాలని సంస్థలుంటే వాటిని వదిలివేయాలని సూచించబడిందికూడా. ఈ సిఫార్సుల్ని రెండు, మూడు దఫాలలోనైనా అమలుపరిచేందుకు వీలుగా ప్రభుత్వం కాలపరిమితిని నిర్దేశించాలని కోరారు.

రిక్షావాలాలపై పోలీసుల లాఠీ ఛార్జి నిరసింపబడింది.

పారిశ్రామిక విభాగం, రాష్ట్ర కార్మిక సభ్యులనుగూర్చి పరిశీలించేందుకు శ్రీ జి. సంజీవరెడ్డి అధ్యక్షతన ఆర్గురు సభ్యుల ఉపసంఘం ఏర్పాటు చేయబడింది.

సింగరేణి కాలరీల్లో మేనేజిమెంటు వారు ఎ. పి. టి. యు. సి. అధీనంలో ఉన్న యూనియన్‌ను ప్రోత్సహించేందుకు ఐ.ఎన్.టి.యు సి. అనుబంధ సంస్థ పట్ల పక్షపాతంతో వ్యవహరిస్తున్నారనీ, ప్రభుత్వం జోక్యము తీసుకొని యీ ప్రవర్తన సరిదిద్దకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని లేవదీయాల్సిరాగలదనీ ఐ. ఎన్. టి. యు. సి. కార్యవర్గం పేర్కొన్నది. సింగరేణి కాలరీల్లోను, ఆర్. టి. సి. లోనుకూడా కొన్ని సంఘటనలు రృష్ట్యా ఎ. పి. టి. యు. సి. విధానము మ్యాన విషయం గమనిస్తూ ఇంతమాత్రాన లొంగేది లేదనీ, ఐ. ఎన్. టి. యు. సి. వారు గాంధేయ మార్గంలో పరిస్థితిని ఎదుర్కొంటారనీ ఒక తీర్మానం చేశారు.

రాష్ట్ర ఐ ఎన్. టి. యు. సి. ఎన్నికలు వచ్చే జనవరిలో జరుపబడాలని నిర్ణయిస్తూ కార్యవర్గం తేదీ, సమయం తేల్చడానికి అధ్యక్షునికి అధికారమిచ్చింది.

హెల్తు అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ సమ్మె నోటీసు

అఖిల హైదరాబాద్ హెల్తు అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గం నిన్న శ్రీ టి. అంజయ్య (ఎం.ఎల్.ఏ.)అధ్యక్షతన సమావేశమై జనవరి 21న సమ్మెనోటీసు ఇవ్వాలని నిశ్చయించింది. మెడికల్ ఉద్యోగులకు అలవెన్సు, ఒకనెల కాజువల్ సెలవు. ఒకనెల ప్రివిలేజి సెలవు మంజూరు చేయడానికి పేకమిటీ నిరాకరించినందున యీ సమ్మె తలపెట్టబడింది. ఈ సమావేశంలో ఐ. ఎన్. టి. యు. సి. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డికూడా ప్రసంగించారు. నగరంలోని ప్రధాన ఆసుపత్రులన్నింటికీ యీసమ్మె వల్ల దెబ్బతగులగలదు ప్రభుత్వం వీరి డిమాండ్లు ఆమోదిస్తే సమ్మె విరమించబడుతుందని ఒక ప్రతినిధి అన్నారు.

తెలంగాణ ఉద్యోగులకుకూడా బస్సు కన్సెషన్లు ఇవ్వాలి

బస్సు కన్సెషన్లు ఆంధ్రోద్యోగులకు మాత్రమే ఇవ్వబడడం లేదనీ ఈ విషయంలో తెలంగాణ ఉద్యోగుల పట్ల వ్యత్యాసం చూపించడం లేదనీ అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించినందున హైదరాబాద్ ఎన్. జి. ఓల సెంట్రల్ యూనియన్ సెక్రెటేరియట్ విభాగంవారు సమావేశమై "పోనీ ఇకముందు నుండైనా" తెలంగాణ ఉద్యోగులకు కూడా బస్సుకన్సెషన్లు ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ఆంధ్ర ఉద్యోగులకు లభిస్తున్న విద్యావిషయిక సౌకర్యాలు తెలంగాణ ఉద్యోగులకు కూడా అందజేయబడాలని మరో తీర్మానం కావించబడింది. ఆంధ్ర ఉద్యోగుల్లో దు 200-400 జీతం పొందేవారుకూడా యీ సౌకర్యాలు పొందుతున్నారు.

(ఎ. ఎన్. ఎస్.)

51వ జ్ఞాన యజ్ఞం

బాలుర చిత్రాల పోటీ యేర్పాటు

హైదరాబాద్, డిసెం 28

యాభై ఒకటవ జ్ఞాన యజ్ఞము శ్రీ స్వామి చిన్నయానందచే హనుమద్రాజాబాబు బిల్డింగువారి–మార్చి నెల్లో జరుపబడుతుండగా యజ్ఞానంతరము ఆధ్యాత్మికోత్సవం జరుగుతుంది.

ఈ ఆధ్యాత్మికోత్సవ సందర్భముగా 16 సంవత్సరాల లోపు బాలుర చిత్రాల పోటీలు నిర్వహించబడుతున్నాయి. మత విషయిక చిత్రాలే పోటీలోకి తీసుకోబడుతాయి. అంటే, పౌరాణిక దేవతలు (రాముడు, శివుడు, కృష్ణుడు, దుర్గ మున్నగునవి), పౌరాణిక రామాయణ చిత్రాలు, కురుక్షేత్రంలో గీతాబోధ, గొప్ప ఋషులు, భక్తులు, ఆచార్యులు, దేవాలయాలు, మఠాలు, సంకీర్తన ఆశ్రమాలు, గురుకులాలు మున్నగు వాటి చిత్రాలు.

వివరాలకు: శ్రీమతి సులోచనారెడ్డి, 8-5-697 హైదర్‌గూడా, హైదరాబాద్ చిరునామాకు వ్రాయవచ్చు.

.....

ఆంధ్రకమ్యూనిస్టు పార్టీ మహాసభలు

ఖమ్మంలో డిసెంబర్ 30 నుండి జనవరి 4 వరకు

హైదరాబాద్, డిసెంబర్ 28

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ రెండవ మహాసభ ఖమ్మంలో ఈ నెల 30 వ తేదీనుండి 1959 జనవరి 4 వ తేదీవరకు జరుగుతవి ఈ సభ తుదిరోజు ఏర్పాటు చేయబడే ర్యాలీలో శ్రీయుతులుఅజయఘోష్,సుందరయ్య, నాగిరెడ్డి పి. రాజేశ్వరరావు, ఎమ్. బసవపున్నయ్య ఎమ్. చంద్రశేఖర్ రావుగారలు ప్రసంగిస్తారు.

.....

బొంబాయి-మైసూర్ సరిహద్దు వివాదం

కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని జనసంఘ కార్యవర్గం

బెంగుళూర్, డిసెం 28

బొంబాయి మైసూర్ రాష్ట్రాల సరిహద్దు వివాదాల్ని కేంద్రప్రభుత్వం పరిష్కరించాలని భారతీయ జనసంఘ కార్యవర్గం అభ్యర్థించినది. జనసంఘ కార్యవర్గం ఈ సరిహద్దు ప్రాంతాల వ్రజలు పరస్పరం విద్వేషాలు పెరిగే ఎట్టిచర్యలకు దిగరాదని కోరినది.

ప్రభుత్వం సరిహద్దులోని బెల్గాం తదితర ప్రాంతాలలో పరిస్థితులు శీఘ్రమయ్యేవరకు చూస్తూ ఊరకున్నదని ఈ రాష్ట్రాలమధ్యగల సాధారణమైన సరిహద్దు వివాదాల్ని ఇంతవరకు పెరుగనివ్వకుండా కేంద్రం జోక్యం కల్పించుకొని ఏనాడో పరిష్కరింపవలసి ఉండెనని ఈ కార్యవర్గం అభిప్రాయపడినది.

ప్రధాని నెహ్రూకు జపాన్ గ్రంథాల బహూకరణ

కొత్తఢిల్లీ, డిసెం 28

ఇండియాలోని జపాన్ రాయబారి తమ ప్రభుత్వ పక్షాన ప్రధాని నెహ్రూకు 2 మిలియన్‌ల విలువగల (రు 80 వేలు) పుస్తకాలను బహూకరించారు. ఇందు 1450 జపాన్ భాషలోను 458 యూరోపియభాషలలోను కలవు. ఇవికాక 200 మాసపత్రికలు గూడా బహూకరించారు. ఇవి శాస్త్రీయ, సాంకేతిక విషయాలకు సంబంధించినవి.

ఏజన్సీప్రాంతఅభివృద్ధికి రైలుమార్గం

తాలూకా కాంగ్రెస్ విజ్ఞప్తి

భద్రాచలం, డిసెం 28

తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన తాలూకా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం 22వ తేదీన జరిగినది. కార్యదర్శి శ్రీ వై. వి శివశాస్త్రి తాలూకాలో కాంగ్రెస్‌ను శక్తిమంతం చేయుటకు సభ్యులకు పథకములు నిర్మాణయుక్తంగా జరుపుటకు తెలియపర్చారు. సమావేశములో శ్రీ వై. భద్రయ్య (వైస్ ప్రెసిడెంటు), కె. సీతారామయ్య, శ్రీమతి. పి. వాణీరమణారావు (ఎం.ఎల్.ఏ). ఎం. విశ్వనాథం, యిందుల రామారావు, బి. బి. వెంకటపతి రాజు (చెర్ల మండల కాంగ్రెసు ప్రెసిడెంటు) పాల్గొనిరి.

తూర్పుగోదావరి జిల్లా సేవాపరాయణుడు, ఉపాధ్యక్షులు శ్రీ దూడా వీరాస్వామిరెడ్డి మరణమునకు భద్రాచల మండలి సభ్యులుడాక్టరు పి. భాస్కరరావు గారి మరణమునకు సంతాపమును వెలిబుచ్చబడింది.

శ్రీరామనవమి సందర్భంలో చనిపోయిన 224 మంది భక్తులకు యీ మధ్య కొవ్వూరువద్ద జరిగిన లాంచి ప్రమాదములో మరణించినవారి ఆత్మశాంతికి మౌనమును పాటించబడింది.

వడవ ప్రమాదంలో మరణించిన వారి జ్ఞాపక చిహ్నంగా ప్రదేశ్ కాంగ్రెసు నాయకులు, ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి భద్రాచలం వద్ద బ్రిడ్జి గోదావరిపై కట్టుటకు జర్పిన కృషికి, నూగూరు తాలూకాకు ఎస్. ఇ.ఎస్. బ్లాకు మంజూరు చేసినందుకు అభినందించుచూ తీర్మానించబడింది.

ఏజన్సీ అభివృద్ధికి, ప్రజావసరములకు, చర్ల, తేగడ, ఆల్వాక ఏడిచర్ల పల్లి గ్రామాదులలో మాతాశిశు సంరక్షణాలయములు స్థాపించగలందులకు కోరుచూ తీర్మానించారు.

సెల్లిపాకనుండి మారేడుపల్లిరోడ్డుకు 17 లక్షలు మంజూరుకు సంతోషం తెల్పుచూ, కార్యక్రమములు మందంగా జర్గుచున్నందుకు, స్థానిక స్పెషల్ డివిజన్ వారు శ్రద్ధ తీసుకుని త్వరలో సౌకర్యము కలుగ జేయగలందులకు తీర్మానించబడింది.

వెంకటాపురంనుండి కూనవరం వరకూ రోడ్డు గోదావరి వరదకు దెబ్బతిని, తూములు కెడిపోయినందున రవాణారి సౌకర్యములు కలుగజేయగలందులకునూ,

భద్రాచలం క్షేత్రపాముఖ్యమును గుర్తించి యాత్రికుల సౌకర్యార్థం ఖమ్మంమెట్టు మరియు బెజవాడల నుండి గోమ్మూరువరకూ డైరెక్టు బస్సులు నడపగలందులకూ ప్రభుత్వమును కోరుచూ తీర్మానించిరి. భద్రాచల శ్రీరామ దేవస్థానము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వాధీనపర్చుకున్న సందర్భమున దేవాలయ అభివృద్ధి కార్యక్రమముల శ్రీపైడి లక్ష్మయ్యగారి కృషిని అభినందించుచూ, దేవాలయ ఆర్థికాభివృద్ధికి, ఏజన్సీ ప్రజల సౌకర్యమునకు తోడ్పడుటకు ప్రస్తుతం కొత్తగూడెంవరకూ వున్న రైల్వేలైను రావిగూడెంవరకూ వేయగలందులకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములను కోరుచూ తీర్మానించనైనది.

ద్వితీయ కార్యనిర్వాహకవర్గసమావేశం ఫిబ్రవరి మొదటివారములో వెంకటాపురంలో జర్పుటకు ప్రస్తుతం ప్రాథమిక సభ్యులను విరివిగా జేర్పుటకు నిర్ణయించిరి.

మొత్తం 32.62 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం

ఇరిగేషన్-విద్యుచ్ఛక్తి పథకాల కోసం 11 కోట్ల దాకా వెచ్చించడానికి అవకాశం

న్యూఢిల్లీ, డిసెం 28

వచ్చే యేడాది 1959-60 ఆంధ్రప్రదేశ్ ప్రణాళిక కేటాయింపు 37.62 కోట్లు ఉంటుంది. గత యేడాది బడ్జెటు అంచనా ప్రకారం యీ కేటాయింపు 37.17 కోట్లే ఉండాల్సిఉంది. ఢిల్లీలో ప్లానింగ్ కమీషన్ సభ్యులు కేంద్ర మంత్రిత్వశాఖలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులకుమధ్య జరిగిన చర్చల పర్యవసానంగా 45 లక్షల హెచ్చింపు లభించింది.

వచ్చేయేడు ప్రణాళిక కేటాయింపులో 6.12 కోట్లు వ్యవసాయం–తదనుబంధాంశాలకు స్థిరపరచబడింది. వచ్చేయేటి వ్యవసాయ కార్యక్రమములో విత్తనాల ఫారంలు, విత్తనాల స్టోర్సులు, పశువైద్య కళాశాల ఏర్పాటు, కీలక గ్రామకేంద్రం, సహకార మార్కెటింగ్ అభివృద్ధి మైనర్ ఇరిగేషన్ స్కీములుకొన్నిఉన్నాయి.

ఇలాగే కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలకోసం 8.40 కోట్లు కేటాయించబడింది.

నీటిపారుదల-విద్యుచ్ఛక్తిస్కీముల క్రింద నాగార్జునసాగర్, భైరవానితిప్ప, తుంగభద్ర హైలెవెల్ కాలువ, నారాయణపురం ఆనకట్ట, రాజోలిబండా, కడం, మూసీ, మాచ్‌ఖండ్ హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము, తుంగభద్ర–బెల్లూరు హైడ్రోథర్మల్ స్కీం, ఎగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్‌స్కీం, గ్రామవిద్యుదీకరణ పథకం మున్నగునవి అన్నీఉన్నాయి. వీటన్నిటికికలిపి 11.17 కోట్లు వ్యయపరిచే అవకాశం ఉంటుంది.

పరిశ్రమలు- గనుల విభాగంక్రింద 2.84 కోట్లు కేటాయింపు పేర్కొనబడింది. ఆంధ్ర పేపర్‌మిల్స్ (రాజమండ్రి)విస్తరణ ఇందులో కలదు.

రవాణా – కమ్యూనికేషన్‌ల కోసం 1.75 కోట్లు, సాంఘికసేవాశాఖకోసం 7.84 కోట్లు కూడా వచ్చే యేడాదికి కేటాయించారు.

మందుగుండు సామగ్రి గిడ్డంగిలో ప్రేలుడు

ఎనిమిది మంది మృతి, పలువురికి గాయాలు

జబల్‌పూర్, డిసెం 28

ఇక్కడికి 60 మైళ్ళ దూరంలోగల కాంతిలోగల మందుగుండు సామగ్రి గిడ్డంగిలో జరిగిన ప్రేలుడువల్ల ఎనిమిది మంది మరణించారనీ పలువురు గాయపడి ఉండవచ్చునని తలచబడుతున్నది. ఇంకా ఈప్రేలుడు ప్రమాద వివరాలు పూర్తిగా అందలేదు.

గోదావరిపై రు.17 లక్షలతో బ్రిడ్జి నిర్మాణం

బొంబాయి ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

అహ్మద్‌నగర్, డిసెం 28

గోదావరినదిపైరు– 17 లక్షలతో నిర్మింపబడుచున్న వెయ్యి అడుగుల పొడవుగల బ్రిడ్జికి బొంబాయి ముఖ్యమంత్రి వై. బి. చ్యవన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ బ్రిడ్జి అహ్మదాబాద్ ఔరంగాబాద్ రోడ్డును పూర్తిచేసి 167 మైళ్ల రైల్వే రూట్‌ను 70 మైళ్ళకు తగ్గించగలదు.

అహ్మద్‌నగర్ ఔరంగాబాద్ జిల్లాలకు గోదావరినది సరిహద్దుగా ఉన్నది. అన్ని కాలాలలో ఉపయోగపడే ఈ బ్రిడ్జి రోడ్డు 1931లో పూర్తి కాగలదు దీనివల్ల మరట్వాడ, విదర్భలమధ్య ఒకవైపు ఉత్తర దక్షిణ మహారాష్ట్రాముల మధ్య మరొకవైపు రాకపోకలు అభివృద్ధి చెందగలవు

కరాచిలో 131 మరణాలు

గ్యాస్ట్రో ఎంటిరిటిస్ వ్యాధివల్ల

కరాచి, డిసెంబర్ 28

కరాచిలో ఇటీవల వ్యాపించిన గ్యాస్ట్రో ఎంటిరిటిస్ వ్యాధివల్ల 131 మంది చనిపోయినారని అధికారికంగా ప్రకటింపబడినది. మొన్నరాత్రి నిన్న ఉదయం 16 గురు ఈ వ్యాధివల్లనే మృత్యు ముఖంలో పడినారు. దాదాపు 500 మంది ఈ వ్యాధి బాధితులకు చికిత్సచేయబడినది. కరాచిలో ఈ వ్యాధి ఇంకా అన్ని దిశలకు వ్యాపిస్తున్నటుల పత్రికలలో వార్తలు ప్రచురితమైనవి.

బస్సుప్రమాదంలో నలుగురి మరణం

వారణాసి, డిసెం 28

ఇక్కడికి 88 మైళ్ల దూరంలో వార్తు ఈస్టర్న్ రైల్వేపై రైలు ఇంజనుకు ఒక ప్రయాణికుల బస్సు గుద్దుకొనడంవల్ల నలుగురు చనిపోయారు. పదిమంది గాయపడినారు. గాయపడినవారిలో ఐదుగురిస్థితి ప్రమాదకరంగా ఉన్నది.

పారిశ్రామిక వివాదాల చట్టంలోని ప్రయోజనాలు రాష్ట్రంలోని మోటారు రవాణా పరిశ్రమను 27-12-58 నుండి ఇంకాఆరు నెలలవరకు పబ్లిక్ యుటిలిటీ సర్వీసుగా ప్రభుత్వం ప్రకటించింది.

ఆదిలాబాదులో సహకార టెక్స్‌టైల్ ఫ్యాక్టరీ

కార్మికులచే స్థాపన ప్రతిపాదన పరిశీలన

ఆదిలాబాద్, డిసెం 28

ఎక్కువగా ప్రతిపత్తిపండేఆదిలాబాద్ జిల్లాలో సహకార టెక్స్‌టైల్ మిల్లు స్థాపన ప్రతిపాదనను గిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీ వర్కర్ల యూనియన్ సర్వసభ్య సమావేశం చర్చించవచ్చు. ఇట్టిమిల్లు స్థాపనవల్ల ఈ ప్రాంతపు ప్రత్తి ఉత్పత్తిదారులకు అధిక లాభాలు లభించగలదు. పలువురికి ఉద్యోగంగూడా లభించగలదు. ప్రస్తుతం ఆదిలాబాదులో ఒకజతను ప్రత్తి ఫ్యాక్టరీలు పనిచేస్తున్నాయి,

ప్లెబిసైటు డిమాండు చేసే హక్కు లేదు

ప్రస్తుత పాక్ సైనిక నియంతృత్వాన్ని గూర్చి భారత జాతీయ కాశ్మీర్ యువక ఫ్రంట్ తీర్మానం

కలకత్తా, డిసెం 28

"సైనికనియంత అధీనంక్రింద ఉంటూ ఎటువంటి స్వాతంత్ర్యం గంవల్ల సంక్రమించిన బలమూలేని ప్రభుత్వం పాకిస్థాన్ పేరుతో ప్రకటనలు చేస్తూ కాశ్మీర్‌లో ప్లెబిసైటును డిమాండు చేసేదుకు ఏమాత్రంహక్కులేదు" అని ఈవేళ ఇక్కడ జరిగిన భారతజాతీయ కాశ్మీర్ యువక ఫ్రంట్ బహిరంగ సమావేశంలో తీర్మానించబడింది.

ఈ సమావేశానికి కాజీమహ్మదలీ అధ్యక్షత వహించారు.

ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి సూఫీ అబ్దుల్ కరీం మరిహోబాదీ బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌ను విముక్తపరచడానికి భారతదేశము వివిధ ప్రాంతాలనుండి 10 వేల మంది ముస్లిం వలంటీర్లు ముందంజ వేయగలరని ప్రకటించారు.

పాకిస్థాన్ సరిహద్దు దాడుల్ని నిరసిస్తూ తీర్మానించబడింది. కాశ్మీర్ సమస్యపై కొన్ని ఉర్దూ పత్రికలు భారత వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తున్నందుకుకూడా నిరసిస్తూ తీర్మానించారు.

ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ వామపక్ష నాయకుడు శ్రీ ఎస్. ఎస్. టాగూర్ 'కాశ్మీర్‌ను విముక్తపరచడానికి సమర్థవంతములైన మన సేవలను నడువనివ్వకుండా భారత ప్రభుత్వము అనుసరిస్తున్న బలహీన విధానాన్ని' విమర్శించారు. శ్రీ జతీన్ చక్రవర్తి (ఎం ఎల్. ఏ.) మాట్లాడుతూ పాకిస్థానీల వెనుక పాశ్చాత్య రాజ్యాల ప్రోద్బలం ఉందన్నారు.

యూనో రాజకీయపటం

హైదరాబాద్, డిసెం 28: నేషనల్ కాశ్మీర్ ఫ్రంట్ కార్యవర్గం నేడిక్కడ సమావేశమై ఐక్యరాజ్య సమితి కేంద్ర కార్యాలయంలో గల ప్రపంచ పటంలో కాశ్మీర్–జమ్ములను భారతదేశంలో కలుపుతూ మార్పును తేవాలనీ పొరబాటున ఆప్రాంతం పాకిస్థాన్‌లో చేరుస్తూ పటం గీయబడిందని విచారం వెల్లడించినంత మాత్రాన చాలదనీ తీర్మానం చేసింది

ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి ఎం. ఎ. హామీం ప్రతిపాదించిన యీ తీర్మానంపకగీవంగాఆమోదించబడింది

తూర్పుపాకిస్తాన్‌లో సత్యార్థ ప్రకాశపై నిషేధం

ఆర్యసమాజ్ (మధ్యదక్షిణ) ఆధ్వర్యాన ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తూర్పుపాకిస్థాన్ సైనిక ప్రభుత్వం ఆర్యసమాజ మతగ్రంథం "సత్యార్థప్రకాశ"ను నిషేధించినందుకు ఆక్షేపణ తెలుపుతూతీర్మానించబడింది. నైతికంగా గాని, అంతర్జాతీయ న్యాయప్రకారంగాని కూడనియీ నిషేధం మధ్యయుగపు మత విద్వేషాన్ని సూచిస్తున్నదని తీర్మానంలోఉంది. ఈనిషేధం తొలగించేందుకు కేంద్రప్రభుత్వం కృషిచేయాలని కోరబడింది. పండిత నరేంద్రజీ,గంగారాం బి. వెంకటస్వామి కూడా ప్రసంగించారు.

ఫ్రెంచి నాణెం విలువ తగ్గింపు

ఫ్రెంచి మంత్రిమండలి నిర్ణయం

ప్యారిస్, డిసెం 28

ఫ్రెంచి ప్రభుత్వం దాదాపు ఆరు గంటలు సంప్రదించిన మీదట ఫ్రాంకు విలువను తగ్గించుటకు నిర్ణయించినదని తెలుస్తున్నది.

ఫ్రెంచి ప్రభుత్వం 1959నం వత్సరపు బడ్జెటును పన్నుల పరిస్థితిని ఆర్థిక వ్యవహారాలను పరిశీలించినది.

ప్రభుత్వరంగంలో చమురు గనుల అన్వేషణ కృషి

(శ్రీ ఎ. యం. యన్. ఘోష్)

1955 లో ఆప్పటి సహజ సంపదల మంత్రి, శ్రీ కె. డి. మాలవీయ నాయకత్వం క్రింద నల్గురు సభ్యులతో కూడిన ప్రతినిధి వర్గం రష్యా, రుమేనియాలలోను, పశ్చిమ యూరప్‌లలోని మరికొన్ని దేశాలలోను పర్యటించి భారత దేశానికి తిరిగి వచ్చినప్పటినుంచీ భారత యూనియనులో చమురు గనులు, సహజ వాయువుల అన్వేషణ కృషిని తామే నిర్వహించాలన్న విషయాన్ని భారత ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధగా పరిశీలించడం మొదలు పెట్టింది.

చమురు, సహజ వాయువుల అన్వేషణ, అభివృద్ధి కలాపాలను నిర్వహిస్తున్న దేశాలనుంచి సాంకేతిక నిబ్బందీ రూపంలోనూ, పరికరాల రూపంలోనూ సహాయాన్ని సేకరించే అవకాశాలను పరిశీలించడానికే యీ ప్రతినిధి వర్గం ఆయా దేశాలకు పంపబడింది. 1955 డిసెంబరులో యీ విషయమై నిర్దుష్టమైన కొన్ని చర్యలు తీసుకున్నారు. కేంద్ర సహజ సంపదలు, భూభౌతిక శాస్త్ర నిత్తలు, డ్రిల్లింగు ఇంజినీర్లు, డ్రిల్లింగు నిబ్బందికి శిక్షణ యిచ్చి సహాయపడ్డాయి. సాంకేతిక నిబ్బందీ తీవ్రతర శిక్షణకు యీశాఖ వారున్నారు. వైజ్ఞానిక పరిశోధనల మంత్రిత్వశాఖ క్రింద చమురు, సహజ వాయువులశాఖ కొనసాగానిని క్రొత్తగా నెలకొల్పి భారతప్రభుత్వ భూగర్భ పరిశీలన శాఖకు చెందిన ఒక సీనియరు ఉద్యోగిని ఆ శాఖకు డైరెక్టరుగా నియమించారు.

భారత ప్రభుత్వం 1956 ఆగస్టు 14 న తేదీన ఉన్నతాధికారాలు గల ఒక కమీషన్‌ను నెలకొల్పి యీ ప్రత్యేక శాఖను కలిపివేశారు. శ్రీ కె. డి. మాలవీయ దీనికి అధ్యక్షులు. అందులో సభ్యులు యిద్దరున్నారు. ఒక సభ్యుడు సాంకేతిక వ్యవహారాలను, రెండవ సభ్యుడు ఆర్థిక వ్యవహారాలను నిర్వహిస్తున్నారు.

దేశంలోని చమురు గనుల ప్రాంతాలలో పూర్తి అన్వేషణ జరపడమే దీని ప్రధాన లక్ష్యం.

కమీషన్ అభివృద్ధి

చమురు సహజ వాయువుల కమీషనులోని సాంకేతిక, అసాంకేతిక విభాగాలలో ఇప్పుడు మొత్తం 1600 మంది నిబ్బందీ వున్నారు. మొదట్లో యీ శాఖలో భూగర్భ పరిశీలన శాఖకు చెందిన కొంతమంది సాంకేతిక ఉద్యోగులుండేవారు.

భూగర్భశాస్త్రం, భౌతికశాస్త్రం, భూభౌతికశాస్త్రాలలో పోస్టుగ్రాడ్యుయేటు డిగ్రీలు పొందిన యువకులను సేకరించి వారికి ప్రత్యక్ష పరోక్ష శిక్షణయిచ్చి సాంకేతిక నిబ్బందీ కొరతను కొంతవరకూ పరిష్కరించారు. ఈ విషయంలో అస్సాం ఆయిల్ కంపెనీ, స్టాండర్డు వాక్యం ఆయిల్ కంపెనీ భూగర్భ శాస్త్ర నిత్తలు; భూభౌతిక శాస్త్రనిత్తలు, డ్రిల్లింగు ఇంజినీర్లు, డ్రిల్లింగు నిబ్బందికి శిక్షణయిచ్చి సహాయపడ్డాయి. సాంకేతిక నిబ్బందీ తీవ్రతర శిక్షణకు యీ శాఖవారు దేశంలోను రష్యా, అమెరికాలవంటి విదేశాలలోనూ ఏర్పాటుచేశారు. బ్రిటను, అమెరికా, రష్యా, రుమేనియాల నుంచి అవసరమైన పరికరాలను సేకరించారు.

జ్వాలాముఖివద్ద ఎక్కువలోతుగా డ్రిల్లింగు కార్యకలాపాలను సాగించారు. ఇందుకు రుమేనియా డ్రిల్లింగు యంత్రాన్ని, డ్రిల్లింగు ప్రవీణులనూ పంపింది. డెహ్రాడూన్‌లోని ప్రధాన కార్యాలయంలో ఒక ప్రయోగ కేంద్రం నెలకొల్పబడింది. గంగా నదీలోయలో 10వేల చదరపు మైళ్ళ ప్రాంతంలోనూ, పశ్చిమ రాజస్థానులో 17వేల చదరపు మైళ్ళ ప్రాంతంలోను ఎయిరో మాగ్నెటిక్ సర్వేలు జరపడానికి కొలంబో ప్రణాళికక్రింద కెనడానుంచి ఒక జట్టు భారతదేశంవచ్చింది. లెనిన్ గ్రాడులోని చమురు వ్యవహారాలసంస్థనుంచి ఆర్గురు ఉన్నత ప్రవీణులనూ రష్యానుంచి మరో రెండు జట్లను ఈ ప్రత్యేక శాఖ సేకరించింది.

ఈలోగా 1956 డిసెంబరులో రష్యానుంచి మ్గురు చమురు ప్రవీణులు భారతదేశానికి ఆహ్వానించబడ్డారు. భారత భూగర్భ పరిశీలన శాఖ సేకరించిన వివరాలను పరీక్షించి చమురు అన్వేషణకు ఒకపంచవర్ష ప్రణాళిక కార్యక్రమం విషయంలో సలహా యివ్వడానికి వారు రప్పించబడ్డారు. ఆ జట్టు భారత దేశమంతటా పర్యటించి స్థానిక భూగర్భ విశేషాలను పరిశీలించింది. నాలుగు నెలలు ఆ జట్టు భారతదేశములో పరిశీలనలు జరిపి 30 కోట్ల రూ. ల వ్యయంతో కూడిన చమురు గనుల అన్వేషణ పథకాన్ని తయారు చేసింది. ఈ పథకం కొంత వ్యయం తగ్గింపులో అమలులోకి తీసుకురాబడింది.

కమీషన్ కార్యకలాపాలు

చమురు, సహజ వాయువుల కమీషను క్రింద మూడుడైరెక్టర్లకార్యాలయాలున్నాయి. ఒకటి భూగర్భ శాస్త్ర విషయాలను, రెండవది భూభౌతిక విషయాలను, మూడవది ఇంజినీరింగు విషయాలను నిర్వహిస్తాయి.

భూగర్భశాస్త్ర డైరెక్టరు కార్యాలయానికి 15 సంచారబృందాలున్నాయి. వాటిలో మొత్తం 50 మంది భూగర్భ శాస్త్ర నిత్తలూ, 50 మంది సర్వేయర్లు వున్నారు. భూభౌతిక శాస్త్ర డైరెక్టరు కార్యాలయంలో 100 మంది భూగర్భ శాస్త్ర నిత్తలున్నారు. ఇంజినీరింగు డైరెక్టర్ కార్యాలయానికి నాలుగు లోతు త్రివ్వకం యంత్రాలున్నాయి. వాటిలో రుమేనియా నుంచి వచ్చిన రోటరీ డ్రిల్లింగు యంత్రం ఒకటి. దానితో యిప్పుడు జ్వాలాముఖిలో పని చేస్తున్నారు. భారతీయ సాంకేతిక నిబ్బందీ, రుమేనియానిబ్బందీ కలిసి ఆ యంత్రంలో పని చేస్తున్నారు. మిగిలినవి రష్యా నుంచి వచ్చిన టర్బైన్ డ్రిల్లింగు యంత్రాలు. రష్యన్ ప్రవీణులు భారతీయ నిబ్బందీ తోడ్పాటుతో వాటిని నిర్వహిస్తున్నారు. వాటిలో ఒకటి హెూషియార్పూరులోను, మరొకటి కాంబేలోని లూనెజోలోను, మూడవది సిబ్సాగర్‌వద్ద 12,000 అడుగుల బావిని త్రవ్వడానికి పని చేస్తున్నాయి. 4,000 అడుగుల లోతు వరకూ త్రవ్వగల మరో 4 డ్రిల్లింగు యంత్రాలున్నాయి. ఇంజినీరింగు డైరెక్టరు కార్యాలయం క్రింద 10మంది రుమేనియన్లు, 88 మంది రష్యన్లూ, 250 మంది భారతీయ సాంకేతిక నిబ్బందీ, 100 మంది అసాంకేతిక నిబ్బందీ వున్నారు. చమురు అన్వేషణ కృషిలో ఆధునిక పద్ధతులు అమలు జరుపబడుతున్నాయి.

ఇటీవలి విజయాలు

ఈ కార్యకలాపాలలో ప్రౌఢమిక విజయాలను సాధించాము. 1958 ఏప్రిల్‌లో జ్వాలాముఖి వద్ద 2,500 అడుగుల లోతున సహజ వాయువు తగిలింది. 1958 సెప్టెంబర్‌లో కాంబేవద్ద గల లూనెజ్‌లోని మొదటి బావిలో పెట్రోలియం తగిలింది. ఇటీవల బరోడా సమీపంలోని వాడ్సార్ అన్న చోట 500 అడుగుల లోతుకు త్రవ్వగా కొద్దిగా సహజ వాయువు, చమురు తగిలాయి. 1956 లో మండీకి దక్షిణాన సుందర్ నగర్‌లోనూ, జమ్మూలోని మూర్దాపూర్‌లోనూ చమురు ఇనుకతగిలింది. అస్సాం మినహా గా భారత యూనియనులోని యితర చోట్ల చమురు లభించడం యిదే మొదటిసారి. దీనిని బట్టి ఒక్క అస్సాంలోనే గాక దేశంలోని యితర చోట్ల కూడ చమురు, సహజ వాయువు కలవనీ, ప్రయత్నిస్తే తప్పక తెలియదనీ తేలింది. అయితే యింత మాత్రాన చమురు దేశమంతటా పుష్కలంగా వుందని అర్థం కాదు. పశ్చిమ, ఉత్తర భారత ప్రాంతాలలో చమురున్నదనీ, అది భారీ ఎత్తున లభ్యం కావాలంటే ఇతోధిక కృషి అవసరమనీ స్పష్టపడింది. కాంబే ప్రాంతాలలోనూ, లూనెజ్‌లోనూ సహాయ స్వయం పాలనాధికారం గల సంస్థలచేత తీవ్రతర కృషి జరిపించడానికి తలపెట్టబడింది.

చమురు లభించగల ప్రాంతాలు

చమురు గనుల అన్వేషణ కృషి జరుపగల ప్రాంతం దేశంలో 400,000 చదరపు మైళ్ళ వరకూ వుంది. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, జైసల్మేరులో కొంత ప్రాంతం, కాంబే, కచ్‌లలో భూగర్భ పటాలు తయారు చేస్తున్నారు. ఎయిరో మాగ్నెటిక్ సర్వేలు మరికొన్నిచోట్ల జరుగుతున్నాయి.

అస్సాం, గంగానదీ లోయ, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, కాంబే- కచ్, తూర్పు-పశ్చిమకోస్తాలోని లోతట్టు ప్రాంతాలలోనూ చమురు, సహజ వాయువుల కమిషన్ భూగర్భ పటాల తయారీ, భూ భౌతిక పరిశీలనలను, డ్రిల్లింగు కార్యక్రమాలను అమలు జరుపుతున్నది. 1958-59 లో మొత్తము 30 సంచార బృందాలు పని చేయగలవు. 4 లోతు త్రవ్వకం యంత్రములు, 4 మామూలు డ్రిల్లింగు యంత్రాలు సేకరించబడ్డాయి.

పశ్చిమ పంజాబ్ చమురు గనుల ప్రాంతం విస్తరణే యిది. ఇక్కడి కొన్ని చమురు గనులు ఇరాన్‌లోని చమురు గనులను పోలి ఉన్నాయి. జ్వాలాముఖి వద్ద 6,500 అడుగుల లోతు వరకూ డ్రిల్లింగు పని జరిగింది. ఆ బావిలో సహజ వాయువు లభించింది. 10,500 అడుగుల లోతు వరకూ త్రివ్వకం కొనసాగిస్తున్నారు. హెూషియార్పూరులోని బావిలో 10,000 అడుగుల లోతు వరకూ త్రవ్వారు. జనవరి వద్ద డ్రిల్లింగు యంత్రం లభ్యం కాగానే త్రవ్వకంపని మొదలుపెడతారు.

గంగా లోయ: ఈ ప్రాంతంలో జరిపిన ఎయిరో మాగ్నెటిక్ సర్వేల ఫలితంగా యెక్కువ మందమైన చమురు రాళ్ళున్నట్లు తేలింది. అన్వేషణ కార్యక్రమం కొనసాగుతున్నది.

డైనమైట్: పశ్చిమ, నైఋతి ప్రాంతాలలో చమురు లభించే సూచనలున్నాయని పరిశీలనలవల్ల తేలింది. ఈ ప్రాంతం యెక్కువ వీలుగా లేనందున అతి కష్టంమీద భూగర్భ, భూ భౌతిక పరిశీలనలు జరుపుతున్నారు. ఇవి కొనసాగగలవు.

కాంబే- కచ్: ఎక్కువ లోతున చమురుగనులున్నట్లు పరిశీలనల వల్ల తేలింది. ఇక్కడ ఒకటికి మించిన చోట్ల చమురు తగిలింది. పరిశీలనలు యింకా సాగుతున్నాయి.

సిబ్సాగర్, అస్సాం: సిబ్సాగర్‌కు చేరువలో యెక్కువ లోతున రెండు చోట్ల చమురువున్నట్లు తేలింది. లోతు త్రవ్వకాలద్వారా పరీక్షలు జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

పశ్చిమ బెంగాల్: ఇండో- స్టాన్‌వాక్ ప్రాజెక్టులో భాగస్వాములైన స్టాండర్డు వాక్యం ఆయిల్ కంపెనీతో ఈ కమిషన్ భారత ప్రభుత్వం తరఫున అనుసంధాన వ్యవహారాలను నిర్వహిస్తున్నది. నాలుగు గోతులు త్రవ్వారు. ఇంత వరకూ చమురు, సహజ వాయువులు భారీ ఎత్తున లభ్యం కాలేదు.

తూర్పు-పశ్చిమ కోస్తాలు: తూర్పు పశ్చిమ కోస్తాలకు ఆనుకొనివున్న కొన్ని ప్రాంతాలలో యీ చమురు రాళ్ళు వున్నట్లు తేలింది. కావేరీ ప్రాంతంలోనూ, కేరళలోనూ సహజ వాయువు లభ్యమయ్యే సూచనలున్నాయి. ఈ ప్రాంతాల్లో భూగర్భ పరిశీలనలు, సర్వేలు జరపడానికి కమిషన్ తలపెట్టింది.

సిబ్బందీ శిక్షణ

భూగర్భ, భూ భౌతిక కార్యకలాపాలకు, డ్రిల్లింగు కార్యక్రమాలకు అవసరమైన సిబ్బందీ విషయంలో స్వయం సమృద్ధిని సాధించాలన్నదే యీ కమిషనుయొక్క లక్ష్యం. విదేశ ప్రవీణులు, సాంకేతిక శాస్త్రజ్ఞులు స్వల్పకాలానికే వినియోగించుకోబడుతున్నారు. వారు భారతీయ సిబ్బందికి శిక్షణ కూడ యిస్తున్నారు. నూనె బావుల త్రవ్వకం, డ్రిల్లింగ్ కలాపాల నిర్వహణలో శిక్షణ యివ్వడానికి జ్వాలాముఖిలో ఒక సాంకేతిక పాఠశాలను నెలకొల్పారు. ఆఫీసర్లను ఉన్నత శిక్షణకు అమెరికా సాంకేతిక సహాయ సంస్థ, ఐక్య రాజ్య సమితి సాంకేతిక సహాయ నిర్వహణ శాఖ, కొలంబో ప్రణాళిక క్రింద పంపుతున్నారు. ఫ్రాన్సు, ఇటలీ, రుమేనియా, స్విట్జర్లాండు, రష్యాలనుంచి ప్రవీణులను నలహా సంప్రతింపులకు భారతదేశం ఆహ్వానిస్తున్నది. నిబ్బందీ విషయంలోనూ, యంత్ర పరికరాల విషయంలోనూ రష్యానుంచే యెక్కువ సహాయం జరిగింది.

చమురు గనుల అన్వేషణ కృషి అనేక యిబ్బందులమధ్య, వ్యయప్రయాసలకు లోనై నిర్వహింపబడుతున్న సంగతి ప్రభుత్వము బహిరంగపరుస్తూనేవుంది. ప్రకృతిలో చెలగాటమనీ, హెచ్చు మొత్తము ధనం వినియోగమవుతోందనీ యీ కమిషను ప్రవీణులు గుర్తించారు. అదృష్టం కలిసిరావడము బహు అరుదు. ఈ కృషి దాగుడుమూతల ఆటవంటిది. స్థిర సంకల్పము, ఓర్పు, పట్టుదల యిందుకు అత్యవసరం. అందిన సమాచారమును జాగ్రత్తగా పరిశీలించే కమిషన్ తదితరు నిర్ణయాలను చేస్తుంది. ఇంతవరకూ యీ కృషి కొంత వరకూ విజయవంతమైంది. అనతి కాలంలోనే భారత దేశం చమురు విషయంలో స్వయం సమృద్ధిని సాధించేవరకూ యీ కృషిని విడవకుండా కొనసాగించాలి.

వ్యక్తుల స్వయం కృషితో గ్రామాభ్యుదయం

సమాజ వికాస కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుజరిపి గ్రామ ప్రజలందరికీ ఉమ్మడి ప్రయోజనాలను చేకూర్చడానికి ఆ గ్రామంలోని కొద్దిమంది నిరాడంబర వ్యక్తులచొరవ ఉత్సాహాలే ప్రధానం. అభ్యుదయాన్ని సాధించిన అన్ని గ్రామాలకు యిది వర్తిస్తుంది. అట్టి వ్యక్తులు ముందు దారితీసి తోటివారిని ప్రోత్సహించి, గ్రామానికంతకూ లాభించే కృషిని నిర్వహిస్తారు.

ఇందుకు ఉదాహరణ కావాలంటే పంజాబు, రాజస్థాన్‌లలోని నాలుగు గ్రామాలను తీసుకుందాం. విస్తీర్ణంలోనూ, ప్రాముఖ్యంలోనూ అవి చాల చిన్న గ్రామాలు. నైసర్గికంగా ఒకదానికి మరొక దానికీ పోలికలేదు. అయితే ఒక్కొక్క గ్రామం జరిపిన అభివృద్ధి కృషి విషయంలో అన్ని గ్రామాలు ఒకే పోలికలో వున్నాయి.

గ్రామమంతా ఎదుర్కోవలసిన ఒక సమస్య వచ్చిందనుకోండి. ఈ సమస్యను ఎదుర్కోడానికి ఒకవ్యక్తి ధైర్యంగా ముందుకు వస్తాడు. తన చొరవను, కృషిని వినియోగిస్తాడు. చిట్టచివరకు ఆ గ్రామవాసులందరూ ఆయన్ను అనుసరిస్తారు.

ఈ నాల్గింటిలోను అతి చిన్నగ్రామమైన రాజగర్‌ను తీసుకుందాం. జిదిపాటియాలాకు సమీపంలోగల ఒక కుగ్రామం. ఆ గ్రామంలో మొత్తం 40 గడపలున్నాయి. జనాభా 272. అనేక శతాబ్దాలనుంచి ఆ గ్రామప్రజల జీవితం ప్రశాంతంగా గడచిపోతున్నది. ఉన్నట్టుండి భారీవర్షాల ఫలితంగా వరదలొచ్చాయి. ఆవాసలకు ఆ గ్రామములోని పూరిగుడిసెల పునాదులు సైతం నానిపోయాయి. వారం తిరుగకముందే ఆ గ్రామం స్థానంలో మట్టి దిబ్బలు మిగిలిపోయాయి.

తక్షణ చర్యలు

ఇట్టి వైపరీత్యం సంభవించినందుకు అక్కడివారు ధండరూదైవాన్ని దూషించడం ప్రారంభించారు. కిహార్ సింగ్ అన్న వ్యక్తి మాత్రం తక్షణమే కొన్ని చర్యలు తీసుకోవడం అవసరమని గుర్తించాడు. వెంటనే బ్లాకు అభివృద్ధి ఉద్యోగిని కలుసుకుని ప్రభుత్వం ఏం సహాయం చేయగలదని అడిగాడు. వెంటనే ఋణం మంజూరయిందని తెలుసుకున్నాడు. వరద నీటికి దూరంగా ఎత్తయినప్రదేశంలోని 32 బిగాల ఉమ్మడి భూమి గ్రామప్రజలకుకేటాయించారు. కెహార్ సింగ్ ఆ గ్రామ ప్రజలలోనుంచి కొంతమందిని పోగుచేసి, ఆ స్థలాన్ని శుభ్రపరిచి, 5 రోజులలో అక్కడ కొత్త గ్రామం వెలిసేందుకు కృషి చేశాడు. కొలది నెలలలోనే అక్కడ 40 ఇళ్ళు గల ఒక పరిశుభ్రమైన వాడ వెల్సింది. ఈ కొత్త గ్రామంతో పాటు అంతకుముందులేనిసౌకర్యాలు కూడా వచ్చిపడ్డాయి. ఒక అన్నతి, ఒక పాఠశాల, 30 అడుగుల వెడల్పు గల ఒకవీధి, నాంగల్‌నుంచి విద్యుత్ నరఫరా విద్యుచ్ఛక్తి స్తంభాలు, మొదలైనవన్నీ ఏర్పడ్డాయి. రాజగర్ ప్రజలకుసంభవించినవిపత్తుమారింది.

రాజస్థాన్‌లోని బావాయిచా అనే గ్రామంలో సుమారు పంద కుటుంబాలున్నాయి. వారిలో రిగార్లు, గుజార్లు, ముస్లింలు వున్నారు. బందిపోట్లువచ్చి వారి సర్వస్వాన్ని దోచుకున్నారు. ఆ గ్రామంలో కొత్త పాఠశాల నిర్మాణానికని సేకరించివుంచిన 20,000రూపాయలుకూడాపోయాయి. పాఠశాలను యిప్పుడు నిర్మించగలమా అని గ్రామస్తులువిచారపడ్డారు. నమద్ ఖాన్ అనే ఆయన ఎందుకు నిర్మించలేమన్నాడు. సర్పంచీ పీరూలాల్ ఆయనఆండ నిల్చాడు. వారిద్దరి స్థిర సంకల్పం గ్రామ ప్రజల నుత్సాహపర్చింది. వెంటనే తిరిగి పనూళ్ళు పారంభించారు. ఒక సంవత్సరంలోగా పాఠశాలను నిర్మించారు.

ఇట్టి స్థిర సంకల్పమే పంజాబులోని భుటానా గ్రామంలోని చాంద్ సింగ్ అన్న వ్యక్తిని విశేష ప్రసిద్ధిలోకి తెచ్చింది. ఈ గ్రామం నిలో ఖిరికి దగ్గరలోవున్నది. ఈయన పశువులను పెంచే తెగకు చెందినవాడు. వారు నృతహగా బేశ్రద్ధిమ్మరులు. అప్రాంతమంతా అగణ్యాలతోను, బంజర్లతోను నిండివున్నది. దానిని సాగులోకితెచ్చి అక్కడ వారి భుక్తి గడవడానికి దాని ఫలసాయం సరిపోయేట్లుగాచేస్తేగాని తమ మనవారు అక్కడ స్థిరపడరని ఆయన గుర్తించాడు. వారి శక్తి సామర్థ్యాలనీ వారికి తెలియచేశాడు. పంట చేలలోని మురుగును చెరువులోవున్న కొలనులోకి మళ్ళించడానికి ఒకచిన్న బోదె తవ్వారు. కొలనులో చేపలు సమృద్ధిగా చేరాయి. ఆ గ్రామపెద్దలు కొందరు ఆ చేపలను అమ్మకూడదన్నారు. ఒకరాత్రి చాంద్‌సింగ్ కొంతమంది యువకులను వెంటపెట్టుకుని వలలు వేసిచేపలనుపట్టి అమ్మగా 500 రూపాయలుపచ్చాయి. ఆ 500 ఆ గ్రామప్రజలు తలపెట్టిన సహకార సంఘాన్ని ఏర్పాటు చేయడానికి వినియోగించారు.

దూల్లే గ్రామం

పంజాబులోని లూధియానా జిల్లాలో దూల్లే గ్రామం వున్నది. 1954 లో ఆ బ్లాకులోకల్లా అది ఉత్తమమైన గ్రామము అని ప్రకటించబడింది. 1955 లో ఆ జిల్లాకంతకీ, 1956లో పంజాబు రాష్ట్రానికంతటికీ అది ఉత్తమమైన గ్రామమని పేరు తెచ్చుకున్నది. దీని కంతకూ ఇద్దరువ్యక్తుల చొరవ, కృషి, సాంఘికసేవా పరాయణతే కారణాలు. హర్నామ్‌సింగ్ అనే వర్తకుడు గ్రామప్రజల వ్యవసాయ పద్ధతులలో విప్లవాన్ని తీసుకొచ్చారు. తోటలను, కోళ్ళ పెంపకం కేంద్రాలను నెలకొల్పడానికి ఆయన గ్రామ ప్రజలను ప్రోత్సహించాడు. అందుకు ఆయనే దారితీశాడు. స్థూలు అధ్యాపకుడైన మహేంద్రసింగ్‌కు భూమిలేదు. డబ్బులేదు. అయితే ఆయనకు దూరదృష్టి ముందు చొరవున్నాయి. ఆయన వారికి నాయకుడైనాడు. ఆయన అధ్వర్యం క్రింద గ్రామంలో వీధులను నిర్మించారు. వీధి దీపాలను ఏర్పాటుచేశారు. పశన మందిరం, నేతకేంద్రం, ప్రాథమిక పాఠశాల, బాలోద్యానవనాలను నెలకొల్పారు. వీటన్నింటికంటే ఒక బాలికా పాఠశాలను నిర్మించారు. ఆ పాఠశాలచుట్టూ ప్రక్కలగల 13 గ్రామాలకు కూడా వుపయోగపడుతున్నది.



న్యూఢిల్లీలో యీమధ్య జరిగిన బాలసాహిత్య ప్రదర్శనలో ఇద్దరు విద్యార్థినులు ఒక పుస్తకాన్ని చూసి ఆనందిస్తున్న దృశ్యం.

హైదరాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధనాలయం సాగిస్తున్న అమూల్య కృషి

స్థానిక వనరుల సద్వినియోగం

భారత దేశం అంతటా వివిధ ప్రాంతాలలో అపారమైనవ్యవసాయక ఆటవిక ఖనిజ సంపదలు నిక్షిప్తమై ఉన్నాయి. ఆయా ప్రాంతాలలోని ఈ సహజ సంపదలను క్రమగతిని సత్వరంగా అభివృద్ధిపరిచి సద్వినియోగపరిచే నిమిత్తం భారతీయ వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనా మండలి ప్రాంతీయ పరిశోధనాలయాలను నెలకొల్పడానికి ఒక పథకం రూపొందించింది. ఈ పథకం క్రింద నెలకొల్పిన ప్రాంతీయ పరిశోధనాలయాలలో హైదరాబాదు పరిశోధనాలయం మొదటిది. రెండవ ప్రాంతీయ పరిశోధనాలయం జమ్మూ వద్ద నెలకొల్పబడింది. మూడవది అస్సాంలో ఒక అనువైన స్థలంలో త్వరలో నెలకొల్పబడుతుంది.

హైదరాబాదులోని పరిశోధనాలయం 1944లో ప్రారంభించబడింది. దీనిని మొట్టమొదట "కేంద్ర వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనాలయాలు" అనే పేరిట నాటి హైదరాబాదు ప్రభుత్వం స్థాపించింది. వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనా మండలి దీనిని 1956 ఏప్రిలులో స్వాధీన పరుచుకుని ప్రాంతీయ పరిశోధనాలయంగా పునర్నిర్మించింది.

ఈ లాబరేటరీని పునర్నిర్మించినప్పుడు దాని లక్ష్యాలను మాత్రం మార్పు జేయవలసిన అవసరం ఏమీ లేకపోయింది. ఎందువల్లనంటే, ఆ ప్రాంతంలోని సహజ సంపదలను పరిశీలించి, వాటిని సద్వినియోగపరిచే మార్గాలను అన్వేషించడమే యీ పరిశోధనాలయానికి మొదట్నుంచీ లక్ష్యంగా ఉంటూ వచ్చింది.

హైదరాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధనాలయం తన కార్యకలాపాలను ఏకక పరిశోధనా రంగానికో పరిమితం చేసుకోలేదు. ఇదే దాని విశిష్టత. స్థానికంగా లభ్యమయ్యే ముడి సరుకుల వినియోగానికి సంబంధించి ఏ పరిశోధన చేయవలసి వచ్చినా, యీ పరిశోధనాలయము దానికి పూనుకుంటుంది. ఇంధనాలు, శాకతైలాలు, కుంభకార పరిశ్రమ, భారీ రసాయనాల మొదలు, కీటకశాస్త్రం, ఎక్సరే, పరిశోధనల వరకు అన్నీ దీని పరిధిలోకి వస్తాయి.

బొగ్గు పరిశోధన

హైదరాబాదు ప్రాంతీయ పరిశోధనాలయం బొగ్గు గని ప్రాంతములో ఉండడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లోను, పొరుగు ప్రాంతాలలోను ఉన్న వివిధ రకాల బొగ్గును గురించి యీ పరిశోధనాలయం పరిశీలనలు జరపడం సహజము. "ఇండియా- 1958" ప్రదర్శనములోని విజ్ఞాన శాలలో బొగ్గును సద్వినియోగపరుచుకోడానికిరూపొందించిన ఒక పైలటు కార్బొనైజేషన్ నమూనాను యీ పరిశోధనాలయంవారు ప్రదర్శించారు. బొగ్గును సద్వినియోగపరచడానికి యీ పరిశోధనాలయంలో ఒక నూతన ప్రక్రియ కనిపెట్టారు. ఈ ప్రక్రియ ప్రకారమే యీ కార్బొనైజేషన్ పని చేస్తుంది.

తక్కువ తాపక్రమంలో నానిరకం బొగ్గును కర్బనీకరించే విధానాన్ని గురించి ప్రాంతీయ పరిశోధనాలయం ఇంధనాల విభాగములో కొంతకాలంగా యీ అధికారులు పరిశోధన జరిపి, అందుకు ఒక నూతన పద్ధతి కనిపెట్టారు. యీ ప్రక్రియలను అనుసరించి పని చేసే ఒక పైలట్ కార్బొనైజేషన్ 1954 లో పరిశోధనాలయం వద్ద నెలకొల్పబడింది. ఈ కార్బొనైజేషన్ నమూనానే "ఇండియా 1958" ప్రదర్శనంలో ప్రదర్శించడం జరిగింది. ఈ కార్బొనైజేషన్ నిర్వహణవల్ల అమూల్యమైన సాంకేతిక ఆర్థిక వివరాలనేకం తెలిశాయి. పై ప్రక్రియ వల్ల తయారయే "కోక్"ను కోల్సైట్ అనే పేరుతో అమ్ముతున్నారు. దీనిని ఇళ్ళలో వంట చెరుకుగా ఉపయోగించుకోవచ్చును. ఈ బొగ్గు కాలేటప్పుడు విమాత్రం పొగరాదు. కోల్సైట్‌కు ఎంత గిరాకీ ఉండే అంచనా వేయడంకోసం, హైదరాబాదు, సికింద్రాబాదులలో వంట చెరుకు వినియోగాన్ని గురించి పరిశోధనాలయం అధికారులు ఇటీవల సర్వేజరిపారు.

హైదరాబాదు పరిశోధనాలయములో ఇంధనాల విభాగం తర్వాత ముఖ్యంగా చెప్పుకోదగింది తైలాలకు సంబంధించిన విభాగం. పత్తి విత్తులు, ఆముదపు నూనె, కొవ్వు ద్రావకాలనుగురించి యీ విభాగంలో ముఖ్యంగా పరిశోధనలు జరుగుతున్నాయి. పత్తి విత్తులను సంపూర్ణముగా వినియోగించడం ఎలాగ అనే విషయమై యిక్కడ అనేక పరిశోధనలు జరిగాయి. భారతదేశములో 20 లక్షల టన్నుల పత్తి విత్తులు ఉత్పత్తి అవుతాయి. వీటిలో నూటికి 6 వంతులు మాత్రమే గానుగాడుతారు. మిగతాది పశుగ్రాసంగా వినియోగిస్తారు. కాబట్టి యీ విత్తనాలను పారిశ్రామికంగాను, వ్యాపార రీత్యాను వినియోగించడానికి ఎంతైనా అవకాశం ఉంది. ప్రాంతీయ పరిశోధనాలయంలో యీ విషయమై జరుగుతున్న పరిశోధనలకు చాలా ప్రాముఖ్యం ఉంది. పరిశోధనాలయాధికారులు పత్తి గింజల గురించి దాని ఉప ఉత్పత్తులగురించి ఒక చర్చాగోష్ఠిని ఏర్పాటు చేస్తున్నారు.

ఆముదం వినియోగాన్ని గురించి కూడా ఈ లాబరేటరీలో పరిశోధనలు జరుగుతున్నాయి. ప్రపంచం మొత్తం మీద ఉత్పత్తిఅయే ఆముదాలలో నాలుగోవంతు ఆంధ్రలో ఉత్పత్తి అవుతున్నది గనుక ఈ పరిశోధనలకు ప్రాంతీయంగా చాలా ప్రాధాన్యం ఉంది. ఆముదంనుంచి ఒక నిరార్థీకరణ ప్రక్రియద్వారా తడిని ఆర్చే ఒక నూనెను తయారు చేయవచ్చును. ఈ నూనెను రంగులు, పింగాణీపూతలు, వినోలియం వంటి పదార్థాల తయారీలో ఉపయోగిస్తారు. ఆముదాలనుండి మేలిరకం నూనెను తయారు చేయడానికి యింతవరకు సరియైన ప్రయత్నం ఏదీ జరగలేదు. హైదరాబాదులోని ప్రాంతీయ పరిశోధనాలయం, తడిని ఆర్చే మేలిరకంఆముదాన్ని ఉత్పత్తి చేయడానికి ఒక కొత్త పద్ధతి కనిపెట్టింది. పరిశోధనాలయములోని కుంభకార విభాగంవారు స్థానికంగా దొరికే రకరకాల మట్టితో మేలిరకం మృన్మయ పాత్రలను తయారుచేసే విధానాలను కనిపెట్టారు.

కొత్తరకం క్రిమి సంహారకౌషధం

దేశవాళీ కర్పూరతైలం నుంచి ఒక కొత్తరకం క్రిమినంహారకౌషధాన్ని ఉత్పత్తి చేయడం ఎలాగో యీ లాబరేటరీలో కనిపెట్టారు. ఈ క్రిమినంహారకౌషధం లక్షణాలను గురించి ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త సూడెంవద్ద ఒక నత్రజని ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పడానికి యీ లాబరేటరీలో ప్రస్తుతం ఒక ప్రణాళికను రూపొందిస్తున్నారు.

ఈ పరిశోధనాలయంలోనుంది పర్కు షెడ్డు సౌకర్యాలుకూడా వున్నాయి. ఈ పర్కుషెడ్డులో పైలటు కార్బొనాలను నెలకొల్పడానికి అవసరమైన పరికరాలను తయారు చేస్తారు. అవసరమైనప్పుడు లాబరేటరీ పరికరాలను సరఫరా చేస్తారు. ఒక సాంకేతిక సమాచార, పారిశ్రామికసంబంధ విభాగం కూడా ఏర్పాటు చేయబడింది. లాబరేటరీలో జరిగే పరిశోధనలకు సంబంధించిన సమాచారం అంతా సేకరించి అవసరమైన వారికి దానిని అందచేయడమే యీ విభాగం కర్తవ్యం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, ఇరుగురాష్ట్రాలైన మైసూరు, కేరళ, మద్రాసు రాష్ట్రప్రభుత్వాలకు చెందిన ఆయా డిపార్టుమెంటులలో యీ లాబరేటరీ సన్నిహిత సహకార సంబంధాలు ఏర్పాటు చేస్తున్నది. స్థానికంగా లభ్యమయే వివిధ పరికరాల ముడి సరుకులను సద్వినియోగ పరిచే కృషిలో యీ లాబరేటరీకి యీ అన్యోన్య సహకార సంబంధాలు ఎంతైనాతోడ్పడుతున్నాయి.

.....

భారతీయ లలిత కళా ఉన్నత పరిషత్

హైద్రాబాద్, డిసెం 29

భారతీయ లలితకళా ఉన్నత పరిషత్ సమావేశం కె.వి. పండరినాథ్ అధ్యక్షతన జరిగిన

నేటి రాత్రి నేటి రాత్రి

నటీనటులు :— * కృష్ణకుమారి, * బాలయ్య, * గుమ్మడి, * రాగిణి, నాగయ్య, * సంధ్య, * రమణారెడ్డి,

దర్శకత్వం: భాస్కర్ రావు. సంగీతం: ఘంటసాల. కెమెరా: కమల్ ఘోష్.

సాగర్ హైద్రాబాదు — రాజేశ్వర్ సికింద్రాబాదు

తదుపరి మార్పు: మార్కండేయ - వరంగల్.

(ఫెమియారిలీజ్)

(Trupix)

పసందైన 16 వ సంయుక్తవారము.

సంగీతా వారి

ఇంటి గుట్టు

తా॥ సావిత్రి, ఎన్. టి. రామారావు, రేలంగి, గుమ్మడి, రాజసులోచన, ఆర్. నాగేశ్వరరావు, పుష్పవల్లి, సూర్యకాంతం,

రహత్ మహల్ & రీగల్

ముషీరాబాద్. హైద్రాబాద్.

8 వ వారం: మార్కండేయ — వరంగల్.

2 వ వారము: సుందర్ - ఖమ్మం.

రాజేశ్వర్-కొత్తగూడెం. 8 వ వారము; రాధాకృష్ణ-మహబూబ్‌నగర్

(Trupix) ఫ్రెమియా విడుదల.

నేడు 2 ఆటలు: 5-0, 9-15 గం॥

చలనచిత్ర చరిత్రలో ఎన్నడూ తెరవలంకరించని అద్భుత చిత్రము.

Cecil B. DeMille's

THE TEN COMMANDMENTS

ది టెన్ కమాండ్‌మెంట్స్

పంచరంగుల చిత్రము

PLAZA - ప్లాజా

Secunderabad. సికింద్రాబాద్.

ఫోన్: 6555.

ప్రవేశరుసుము:- రు. 3/50 మరియు రు. 3/- లకు మాత్రము.

ప్రతి రోజు ఉ॥ 11-0 గం॥ నుండి 1-0 గం॥ వరకు అడ్వాన్సు బుకింగ్.

రు. 3/50. 3/-. 1/80 & న. పై. 90/-

నేటి రాత్రి నేటి రాత్రి

తస్వీరిస్తాన్ వారి

* పంచాయత్ *

తా॥ పండరీబాయి, శ్యామ, రాజ్‌కుమార్, జబీన్, నజీర్ హుసేన్, కన్హయలాల్, కుల్‌దీప్ కౌర్, అమర్ బాబు, దేశి ఇరాని, నూతన నటుడు మనోజ్.

దిల్ షాద్ హైద్రాబాద్ — మినర్వా సికింద్రాబాద్

దిల్ షాద్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

1-1-59 గురువారము నుండి విడుదల

నైగా పిక్చర్స్ "టెన్ O' క్లాక్"

(పదిగంటలు)

తా॥ గీతాబాలి, షేక్ ముక్తార్, సురేష్. మీర్జాముస్రాఫ్, యాకూబ్, దేశిఇరాని.

దర్శకత్వం: జుగల్ కిషోర్. సంగీతం: రాయ్‌గంగోలి.

ఒకే పర్యాయము:

స్టేట్ హైద్రాబాద్. — తాజ్‌మహల్ సుల్తాన్‌పల్లి. — సుభాష్ ముషీరాబాద్. — మనోహర్ సికింద్రాబాద్.

(Trupix) రూపమ్ పిక్చర్స్ విడుదల.

రేడియో

హైద్రాబాద్-ఎ

405.4 మీ 740 కిలోసై)

మంగళవారం, డిసెంబర్ 30

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని. 7-00 తె-వా, 7-15 కర్ణాటక సంగీతము (విజయవాడనుండి రిలే), 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాద్ బి వలె, 1-00 రమేశ్ ప్రేమ్: విచిత్ర వీణ, 1-30 హైదరాబాద్ బి వలె, 1-50 తె-వా, 2-00 హైద్రాబాద్ బి వలె, 2-10 ఉ-వా 2-20 హైద్రాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి-

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 హైద్రాబాద్ బి వలె, 6-15 కన్నడ కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 మరాటీ కార్యక్రమము, 7-30 వార్తాసమీక్ష (ఉర్దూ), 7-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (హిందీ), 7-45 హైదరాబాద్ బి వలె, 9-00 ఆం-వా 9-15 ఉ-వా, 9-30 నాటిక (ఉర్దూ), 10-00 రమేశ్ ప్రేమ్: విచిత్రవీణ. 10-30 హైద్రాబాద్ బి వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

హైద్రాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె 7-00 తె. వా, 7-15 హైదరాబాద్ ఎ వలె 8-00 ఆం-వా. 8-15 హిం. వా 8-30 హైద్రాబాద్ ఎ వలె, 8.45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-20 జి.టి. పద్మనాభన్, 1-00 హైదరాబాద్ ఎ వలె, 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-50 తె-వా, 2-00 టి.జి. పద్మనాభన్, 2-20 వీణ: నిలయవిద్వాంసుడు 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి-

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 "సంగీతోత్సవము" (మద్రాస్ నుండి రిలే), 9-00 ఆం-వా, 9-15 సాహిత్య నందిని (విజయవాడ నుండి రిలే), 9-30 "సంగీతోత్సవము" [మద్రాసు నుండి రిలే], 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 ఆకాశవాణి రికార్డింగ్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 లలిత్ సంగీతము (ఎ.రి) 1-30 రవిశంకర్: సితార్ [రి] 1-40 చిరామ సంగీతము [రి], 1-50 తె-వా, 2-0-0 ప్రసార సమాప్తి.

సా॥ 5-50 "సంగీతోత్సవం" [మద్రాసు నుండి రిలే], 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 'సంగీతోత్సవం' [మద్రాస్ నుండి రిలే], 9-00 ఆం.వా. 9-15 సాహిత్య నందిని, 9-30 "సంగీతోత్సవము ["మద్రాస్ నుండి రిలే] 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

నాయీబ్రాహ్మణ సంఘ సభలు

హైద్రాబాదు, డిసెంబర్ 28

ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సభ కార్యవర్గం సమావేశమై వచ్చే నెల ఈ సంస్థ రెండవ మహాసభను జరుపుటకు నిర్ణయించినది. ఈ సందర్భంగా తగు ఏర్పాట్లు చేయుటకు ఒక ఉప సంఘం గూడా నియమింపబడినది.

లేఖావళి

సాధారణుని ఆవేదన

అయ్యా!

25 సంవత్సరములనుండి హైదరాబాదు రాష్ట్రములో ఆంధ్రమహాసభలయందు ఆర్యసమాజసభలయందు యేనాయకులైనా, మన రాష్ట్రమంతటగూడాని పాజాతి వస్తువులను రూపుమాపవలెనని అన్నారు. మనకు స్వతంత్రము వస్తేవీనిని నిమిషములమీదతొలగించెదమని అన్నారు. కాని ఇప్పుడు ప్రభుత్వంవారు ఇంకా కల్లు సారాయి దుకాణాలుపెట్టి ప్రజలచే త్రాగించుచున్నారు. అదియును గాక ప్రజలచే పళువులను తినిపించుచున్నారు. చదివినవారలు చదువని వారలు ఒకటేగదా! భేదమేమున్నది? రోజు రోజుకు త్రాగుబోతుతనము మితిమీరుచున్నది పళువుల ధర రోజురోజుకు ఎక్కువగుచున్నది. వ్యవసాయదారులు అభివృద్ధికి రావాలంటే పళువధ నిషేధించాలి! ముఖ్యముగా అన్ని దుర్భాషలు, లంచగొండితనము, గుండా, యిజంధారి తోపిడులు, వ్యభిచారము యివన్నియూ మద్యపానమువల్లవచ్చుచున్నవి- కావున ప్రభుత్వమువారు వీనిపై తగుచర్య వెంటనే తీసుకొని త్రాగుడు నిషేధింప చేయుదురని కోరుచున్నాము- ప్రభుత్వమువారు ప్రజల బాగుకై యిచ్చుద్రవ్యమంతయు, హెచ్చుగా త్రాగుడుకై పోవుచున్నది- ప్రభుత్వమువారు ఎంత మేలు చేయాలని అంటున్నారో అంత కీడు అగుచున్నది- ఈ విషయమంతయూ గమనించవలెను-

ఇట్లు

జూకారెడ్డి

.....

"శ్రీ గాయత్రీస్తుతిరత్నమాల" ప్రచురణోత్సవం

శ్రీకాకుళం, డిసెం 28

శ్రీగాయత్రీస్తుతిరత్నమాల ప్రచురణ మహోత్సవము తేది 21-12-58 న సాయంకాలం 5 గంటలకు శ్రీ సీతారామస్వామి వారి యాలయములో ఉపనిషన్మందిరాధ్యక్షమున మహావైభవముగా ప్రవర్తిల్లినది. విద్వాన్ శ్రీ ముక్కవిల్లి శివసుబ్రహ్మణ్యం ఎం- ఏ; జిల్లా ప్లానింగు ఆఫీసరువారు అధ్యక్షతను వహించిరి- పలువురు న్యాయవాదులు, పురప్రముఖులు సభ నలంకరించిరి- వేద పఠనముతో సభా ప్రారంభము.

గత సంవత్సరం బొంబాయినగరములో ప్రముఖులు సనాతన ధర్మరక్షణకై గాయత్రీ మహాయాగమును యథావిధిగాచేసి, దాని కనుబంధముగా "బాదీచ్య జ్యోతి" అనే యొక సంపుటమును సుమారు 100 మంది భారత మహాపండితుల గాయత్రీ ప్రశంసలను సేకరించి ప్రచురించిరి

అందు కవి శిరోభూషణ బ్ర॥ శ్రీ వాసా సూర్యనారాయణశాస్త్రి గారు రచించిన "గాయత్రీస్తుతిరత్నమాల" ప్రధాన స్థానమును అలంకరించినది- అదియాంధ్రులయుత్సాహ కారణము-

ఆ రత్నమాలను తెనుగు లిపిలో తాత్పర్య సహితముగా సుప్రసిద్ధ న్యాయవాదులు, ధర్మరక్షణ పరాయణులునగు శ్రీ పుల్లెల సీతారామయ్య పంతులుగారు (అడ్వకేట్) ప్రత్యేకముగా ముద్రణచేయించి ప్రచురించిరి.

అధ్యక్షులు శాస్త్రిగారి సంస్కృత కవితా మహిమను, భారతదేశము యొక్క సర్వతోముఖ జ్ఞాన విజ్ఞాన మహిమను, పాశ్చాత్యమహాశయుల ప్రశంసలను విపులముగా నుపన్యసించిరి-

శ్రీ శాస్త్రిగారు స్తుతి రత్నమాలను, దాని యనుబంధముగానున్న లక్ష్మీస్తుతి, కోదండ రామస్తుతి, ప్రచురణ కర్తల ప్రశంసలను విపులముగా వివరించిరి. శ్రీ సీతారామయ్య పంతులుగారు శాస్త్రిగారిని శాలువ, పారితోషికములతో సన్మానించిరి-

శాస్త్రిగారు ఈ స్తుతిరత్నమాల వల్ల వచ్చే మూల్యము ఉపనిషన్మందిరములోని ఉపాధ్యాయులకు చెందవలసినదని ఆ పొత్తములను వారి పరము గావించిరి-

ఈ యుత్సవ సందర్భములోనే సుప్రసిద్ధ వర్తకులు, దాతృవరేణ్యులగు శ్రీ మగటపల్లి నరసింహమూర్తి గారిని, వారి షష్టిపూర్తి మహోత్సవమును పురస్కరించుకొని వైదికశీర్వచనములతో అభినందించిరి-

ఉపనిషన్మందిర కార్యదర్శులగు శ్రీ మైలవరపు ప్రసాదరావు (అడ్వకేటు) వారి వందనములతో సభ అత్యంత జయప్రదముగా ముగిసినది-

---

ఆర్థిక శాఖామాత్యులు శ్రీ కె- బ్రహ్మానందరెడ్డిగారు జనవరి 4వ తేదీ సాయంత్రం 8 గంటలకు బయలుదేరి వరంగల్, ములుగు ప్రాంతాల పర్యటనకు వెళ్ళుతారు. 5వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు తిరిగి వారు హైద్రాబాద్‌కు వస్తారు.

తెలుగు విద్యార్థుల సాంస్కృతికోత్సవాలు

హైదరాబాదు, సికింద్రాబాదు నగరములలోని కళాశాలలలో తెలుగు సాంస్కృతిక సమితుల ఎన్నికలు ముగిసినవెంటనే ప్రతి సంవత్సరం ఆంధ్రాభ్యుదయోత్సవాల ఎన్నికల కోలాహలం మొదలవుతుంది. ప్రతియేడు మాదిరిగనే ఈసంవత్సరంకూడా అక్టోబర్ నెలలో ఎన్నికల సందడి ఇదివరకెన్నడూలేని చైతన్యంతో ఆరంభమైనది. పోటాపోటీలపై నలుబదియైదు కళాశాలలకు ప్రాతినిధ్యము వహించే తొంభైమంది ప్రతినిధులతో కార్యనిర్వాహకవర్గ ఎన్నికలు ఉద్వేగ వాతావరణంలో జరిగినవి-ఉస్మానియా ఆర్ట్సు మరియు కామర్సు కళాశాలలో వేదాంతాచార్యులుగ వున్న డాక్టరు మధుసూదన్ రెడ్డిగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు. మధుసూదన్ రెడ్డి గారు ఆంగ్ల భాషలో నిష్ణాతులు.

ఆంగ్లమందు కుడియెడమలుగ కవిత్వము వ్రాయగలరు- రవీంద్రుని మరియు శాంతినికేతనము యొక్క ప్రభావము వారిపై మిక్కుటముగా కలదు- జాతీయత్వము, గాంధీజీయెడ భక్తిప్రపత్తులు ఆయనయందు తొణికిసలాడుచుండును- నిజాం కళాశాలలో సైన్సు లెక్చరర్ శ్రీ యం-యల్-నర్సింహారెడ్డిగారు వీరుకోశాధిపతిగనేక గ్రీవముగ ఎన్నికయినారు- నలుగురు కార్యదర్శులు, అయిదుగురు ఎగ్జిక్యూటివ్ మెంబర్లుకూడా ఎన్నుకోబడినారు- వీరిలో ఇద్దరు విద్యార్థినులు- అధ్యక్షుడు మరియు కోశాధిపతి గారలు విద్యార్థులతో స్నేహితులుగ, "విద్యార్థులచే- విద్యార్థులకై—విద్యార్థుల యొక్క"గా వ్యవహరించి కార్యోత్సాహము కలిగించినారు-

నవమ ఆంధ్రాభ్యుదయోత్సవాల సందర్భమున వివిధ రంగాలకు సంబంధించినపోటీలు వదకొండు నిర్వహించబడినవి- పోటీలు నవంబర్ 25న ప్రారంభమై డిసెంబర్ మొదటివారంలో సంపూర్తి కాబడినవి- వివిధ పోటీల్లో 45 కళాశాలలకు చెందిన దాదాపు 600 మంది విద్యార్థులు ఇదివరకెన్నడూలేని ఉత్సాహముతో అధికసంఖ్యలో పాల్గొనినారు- రెండు నెలలక్రమ ఫలితంగా ఇదిగో అదిగో అని ఎదురుచూచిన నవమ ఆంధ్రాభ్యుదయోత్సవాలు జంటనగరములలోని వేలాది జనమును రంజింపచేయుటకు అరుగుంచినవి- కార్యకర్తలు, కార్యకర్తలు, విద్యార్థులు ఈ సంవత్సరం అంత ఉత్సాహంగా కదిలినా ఆర్థికంగా తాళంలేకపోయింది- దాతల చిన్న చూపుఫలితంగా డబ్బువలసినంత లభించలేదు- నలుబదియైదు కళాశాలల్లోని పదివేలమందికి మించిన తెలుగువిద్యార్థులకు ప్రాతినిధ్యం వహించి, ఆంధ్ర సంస్కృతి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఆంధ్రాభ్యుదయోత్సవాలకు యూనివర్సిటీనుండికాని, ప్రభుత్వమునుండి కాని ఏమాత్రము సహాయము లేదు విద్యార్థులనుండి మరియు ఇతర దాతలనుండి లభించిన విరాళాలతో ఆంధ్రాభ్యుదయోత్సవాలునడుపబడుచున్నవి. ఎనిమిదిసంవత్సరాలఉత్కృష్ట చరిత్ర, రాజధాని నగరంలో అత్యధిక ప్రాధాన్యంకలిగిన ఆంధ్రాభ్యుదయోత్సవాలకార్యకర్తలు విరాళాలకుఅరుదెంచినపుడు తగు విధంగా సహాయం చేయడము అందరివిధియని మామనవి. ఇంత భారీఎత్తున విద్యార్థి ఉత్సవాలు జరుగుతున్నపుడు పెద్దలైనవారందరు సంతోషించాలి. స్వయంగా విద్యార్థులచేనిర్వహింపబడుతున్నఆంధ్రాభ్యుదయోత్సవాలు భావి పరిపాలకుల ముందడుగుకు కరదీపికలవంటివి-

నవమ ఆంధ్రాభ్యుదయోత్సవాల మొదటి, రెండవ సమావేశాల వివరాలు ఇదివరకే గోలకొండ పత్రికలో ప్రకటించబడినవి. మూడవ నాటి సమావేశం 20వ తేది శనివారం సాయంత్రం శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి, శ్రీ జవ్వాది గౌతమరావుగారల ఉపన్యాసాలతో ఆరంభమయినది ప్రయాగ నరసింహశాస్త్రిగారు తమ మధురోపన్యాసంలో దేశికవిత లాలిత్యాన్ని, సొబగును వివరించినారు. ఉపన్యాసాల అనంతరం కుమారి సుబ్బలక్ష్మి నృత్యములు ప్రదర్శింప బడినవి. తర్వాత కుమారి పద్మ వీణావాద్యం, విఠల్ గారి లయవిన్యాసం ఆనందాన్ని కలిగించినవి. నాడులా మార్నింగ్ కళాశాలవారిచే "చరిత్రగతులు" నిజాంకళాశాల వారిచే "పతితుడు" సాయంకళాశాల వారిచే "పావనాళనం—ధర్మసత్రం" ఉస్మానియా సైన్సుకళాశాల వారిచే "ధర్మదీక్ష" నాటికలు ప్రదర్శింప బడినవి.

నవమ ఆంధ్రాభ్యుదయోత్సవాల నాలుగవ సమావేశం ఆదివారం డిసెంబర్ 21 ఉదయం కవిసమ్మేళనముతో ప్రారంభమయినది. కవి సమ్మేళనానికి ఎ. మురళీధరరావు సమావేశకుడు. అధ్యక్షులు శ్రీ దాశరథి-కవిసమ్మేళనాన్ని శ్రీ కుందుర్తి ప్రారంభించారు- కుందుర్తి సాహిత్యంలోని నవ్య ప్రక్రియలను గురించి మాట్లాడినారు. తరువాత కాళోజి, సి. నారాయణ రెడ్డి, పల్లాదుర్గయ్య, మాలకొండా రెడ్డి తదితర ప్రముఖులతో పాటు విద్యార్థి కవులనేకులు తమ కవితాగానం చేసినారు ఆదివారం సాయంత్రం తుదిసమావేశం శ్రీ తాపీధర్మారావుగారి అధ్యక్షతనప్రారంభమైనది. ధర్మారావుగారు విద్యారంగంలో రావలసిన మార్పులనుగురించి ముచ్చటించినారు. శ్రీ జమ్మల మడక మాధవరాయశర్మగారు సాహిత్యము యొక్క విశిష్టతనుగురించి అనర్గళమయిన ఉపన్యాసము కావించినారు. శ్రీ పర్సా వెంకటేశ్వరరావు సంస్కృతి— అభ్యుదయాలను గురించి మాట్లాడినారు. చివరినాటి వినోద కార్యక్రమము తెనర్జీ, కృష్ణవేణి, అహల్యగారల గీతాగానంతో మొదలయినది. గీతావళి తర్వాత కుమారి కిశాంబి రాజకుమారి నృత్యాలు, బేలితార నృత్య అనుకరణలు సభికులను ఆనంద డోలికలలో ఓలలాడించినవి. తరువాత ఉస్మానియా మహిళాకళాశాల విద్యార్థినులచే మనోజ్ఞమైన గేయనాటిక ప్రదర్శింపబడినది. ఉస్మానియా మహిళాకళాశాల వారి విశేష, లాసప్లి మెంటరీ కళాశాలవారి "విధివశం" ఆర్ట్సు కళాశాల "రాత్రించరులు" వివేకవర్ధనీ డే కళాశాలవారి "1942" నాటికలు ప్రదర్శింప బడినవి. తదుపరి శ్రీ డి. ఎస్. రెడ్డి వైస్ ఛాన్సలర్ గారిచేత బహుమతి ప్రదానము కావించబడినది. వేలాది జనానికి, విద్యార్థి,విద్యార్థినులకు గిలిగింతలు పెట్టి నూతనోత్సాహము ఆనందము కలిగించిన నవమ ఆంధ్రాభ్యుదయోత్సవాలు జెనర్జి జాతీయగీతంతో సమాప్తమైనవి.

.....

కత్తిపోట్లవల్ల 4 గురికి గాయాలు

త్రివేండ్రం, డిసెంబరు 28

ఇక్కడ రైల్వే గూడ్స్ యార్డులో రెండు భిన్నవర్గాల కార్మికులకు చెందిన కొట్లాటలో నలుగురికి కత్తిపోట్లవల్ల గాయాలు తగిలాయి. రైల్వే పోలీసు ఈ కేసును రిజిస్టరుచేసి ఈ సందర్భంగా అయిదుగురిని అరెస్టు చేసినది. గాయపడినవారు ఆస్పత్రిలో చేర్చబడినారు.

మహిళల పొదుపు ఉద్యమం

వివిధరాష్ట్రాలలో అక్టోబరువరకు రు. 1.7 కోట్ల సేకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 28

అక్టోబర్‌తో ఆఖరయిన ఏడు నెలలో మహిళల పొదుపు ఉద్యమం ద్వారా రు. 1.7 కోట్ల విలువగల సేవింగ్స్ సర్టిఫికెట్లు అమ్మబడినవి. ఈ అమ్మకంలో రాజస్థాన్, కేరళ, జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రాలు చేరలేవు. బొంబాయి రాష్ట్రంలో మహిళల పొదుపు ఉద్యమంద్వారా ఈ కాలములో అమ్మబడిన సేవింగ్స్ సర్టిఫికెట్లు రు. 45.54 లక్షలు పశ్చిమ బెంగాల్‌లో రు 32 6 లక్షలు, బిహార్‌లో రు. 23.8 లక్షలు, మైసూర్‌లో రు. 13.8 లక్షలు, మధ్యప్రదేశ్‌లో రు. 9 61 లక్షలు, ఆంధ్రప్రదేశ్‌లో రు. 6.1 లక్షలు, ఢిల్లీలో రు 3.7 లక్షలు.

కర్నూలు డిస్ట్రిక్టు మునసబుకోర్టులో

అస్సలు నెం. 170/1958

కర్నూలు మునిసిపాలిటీ- ఎదిరి. — వాది

సయ్యదు మోదీన్ బాషా తండ్రి సయ్యదు గౌసుపీరుకోజా గ్రామం- కర్నూలు తాలుకా — ప్రతివాది

వాది, ప్రతివాదిపైన రు. 20-48 N. P. రాబట్టుకొను నిమిత్తం పైదావా వేశివున్నారు. (ల్యాండు టాక్సు స నెం. 6 2/ 1.57½, 80-9-56, 81-8-57 80-9-57, 81-8-58 సం॥రం అంత్యమయ్యే సం॥లకు రావలశినవన్నుకుగాను వేశినారు) వాయిదా 8-1-1959 తేదికి వున్నది. అందుకు ఆక్షేపణవున్న ఆ దినం 10 ఘంటలకు హాజరుఅయి తెలుపుకోవలశినది. లేనియెడల ఎక్సుపార్టిగా డిక్రీఅవును.

కర్నూలు, తా॥ 26-12-58 — వి. కృష్ణమూర్తి వాది ప్లీడరు.

అద్భుతమైన 8 వ సంయుక్త వారము

అమియా చిత్రా వారి

* డివెస్టివ్ *

తా॥ ప్రదీప్‌కుమార్, మాలాసిన్హా, కె. ఎన్. సింగ్, దేశిఇరాని, ధుమల్, జానీవాకర్.

దర్శకత్వం: శక్తిసామంత్. సంగీతం: ముకుల్ రాయ్.

రాయల్ హైద్రాబాదు (Trupix) & మనోహర్ సికింద్రాబాదు

శ్రీ రామ్ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

నటరాజ ప్రొడక్షన్సు

మిస్టర్ కార్టూన్ (ఎం.ఏ.)

తా॥ శ్యామ, రాజ్ మెహర, షీలావాజ్, మినోముంతాజ్, కుమ్‌కుమ్.

సంయుక్త ప్రారంభము:

ప్యాలెస్ హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 8-30, 6-30, 9-30

కమల్ హైద్రాబాదు. — అజంతా సికింద్రాబాదు.

నేడు 2 ఆటలు: 6-30, 9-30

సెలక్టు పిక్చర్స్ సర్క్యూట్ విడుదల.

(Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి

ఎమ్. జి. ఎ. ప్రొడక్షన్సు

'పతిపరమేశ్వర్'

తా॥ నిరూపరాయ్, మన్‌హర్ దేశాయ్, సబితాచటర్జి మహేష్.

చిత్రా సికింద్రాబాద్ — అశోక్ హైద్రాబాద్.

జగత్ పిక్చర్స్ విడుదల

నాణ్యమైన 4 వ సంయుక్తవారము.

జయంతి పిక్చర్స్ పెళ్లినాటి ప్రమాణాలు

నటవర్గము:- నాగేశ్వరరావు, జమున, రంగారావు, రాజసులోచన, ఆర్. నాగేశ్వరరావు.

దీపక్ మహల్ హైద్రాబాద్. — ప్యారడైజ్ సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి - వరంగల్.

(Cima) నవయుగ రిలీజ్.

పద్మవ్యూహం లాంటి భూసంస్కరణలసమస్య

అన్నాతురులకు అన్నమొసగి గ్రామాల సస్య ఫలదాయకంగా చేసేలా పరిష్కరింపబడాలని రాష్ట్ర రెవెన్యూ మంత్రి

హైద్రాబాద్, డిసెంబర్ 28

"ఈ రోజుల లో భూసంస్కరణలంటే, భూకమతాల గరిష్ఠ ప్రమాణ నిర్ణయమనే సాధారణంగా అందరు అనుకొంటువుంటారు. దీనికి కారణము పత్రికలలో యీ విషయమై వార్తల్లో, వ్యాసాల్లో, శాసనసభలలో చర్చలో, పత్రి విమర్శలోవుంటూవుంటాయి. భూసంస్కరణలంటే యింతకంటే చాలా విస్తృతమైన అర్థమున్నది." అని రాష్ట్ర రెవిన్యూ మంత్రి కళా వెంకటరావుగారు ఈ మధ్య హైద్రాబాద్ రేడియో కేంద్రంనుండి చేసిన ప్రసంగంలో పేర్కొన్నారు. ఏ వక్క అసామికి, శాసనములో నిర్ణయించిన దానికంటె యెక్కువ ఎకరములు భూమిపై స్వామ్యం వుండకూడదంటే, అంత మాత్రంచేత, భూమిపై జీవనమునకాధారపడి, కౌలుదారుగనో, వ్యవసాయ కూలిగనో, కాలక్షేపముచేసే వారందరిమధ్య నుండవలసిన ఆర్థిక, సాంఘిక సంబంధములు స్థిరరూపము దాల్చజేరవు. అన్ని పరిశ్రమలవలెనే, వ్యవసాయముకూడ ఒకపరిశ్రమయే. పెద్ద పెద్ద పరిశ్రమలలో పెట్టుబడి పెట్టేవారు, యంత్రాధికారులు, శ్రామికులు, ఎవరికివారే విభజింపబడి, నిర్దేశింపబడిన కార్యముల నెరవేర్చెదరు. వ్యవసాయమునందన్ననో, భూమికి యజమాని, పెట్టుబడిదారు, కూలి పనిచేసేవారు, సాధారణముగా అందరు ఒక్కరే. వ్యవసాయమునకు కొన్ని ప్రత్యేక స్వభావములున్నవి. వ్యవసాయమునకుపు నాదిదైవదత్తమైనభూమి. ఈభూమిఅనతిపరిమితమైనది. అటుల పరితమితమైన విస్తీర్ణమంతయు సాగుకు లాయకు కాదు. అందువలన మరింత ప్రాముఖ్యమగుచున్నది. వ్యవసాయ యోగ్యమగు భూమియందెన్నో తరహాలున్నవి. భౌగోళిక పరిస్థితులవలన, శీతోష్ణ పరిస్థితులవలన, వర్షాది ప్రాబల్యమువలన, భూసారమువలన, నీటి సరఫరా వద్దతులవలన- యీ తరహాలు ఏర్పడగలవు అంతేగాదు, ప్రతి పొలమును సాగుచేయు కృషీవలుని శక్తి సామర్థ్యములవలన గూడ కొన్ని తరహాలు ఏర్పడుచున్నవి" అని వివరించారు రెవెన్యూ మంత్రి. భూసంస్కరణల గూర్చి కళా వెంకటరావుగారు ఇంకా ఇలా పేర్కొన్నారు తమ ప్రసంగంలో:-

భూమిపై స్వామ్య మెటులేర్పడినదో పరిశోధించుట కష్టతరమైన పని. అడవులనుకొట్టి భూమిని సాగులాయకు చేసినవారికే ఆ భూమిపై స్వామ్యమేర్పడునని ప్రాచీన సూత్రకారులు నిర్వచించిరి. కాని వేలాది సంవత్సరములుగా నాగరికత ప్రజ్వరిల్లిన నేటి భారతదేశములో, వేదకాలమున ఋషులు, భూస్వామ్యమై ప్రవచించిన ఋక్కులు ప్రామాణ్యములైనను, ఆచరణ యోగ్యములు కాజాలకున్నవి. వేదకాలమున కొన్ని లక్షల జనాభాను మాత్రము కలిగియుండెడి మనదేశము నేడు 40 కోట్ల ప్రజలకు నివాసమగుచున్నది. ఆహార విహార నియమములు సడలిన యీ రోజులలో, ఆధునికారోగ్య పరిస్థితుల నిర్మాణవలన, మరణముల సంఖ్య తగ్గి సజీవములైన జన్మములు పెరుగుచున్నవి. ప్రతిసాలున నికరముగా మన జనాభా 50-60 లక్షలసంఖ్యతో యభివృద్ధి చెందుతున్నది. ఉన్నవారికి, పుట్టేవారికి కావలసిన భోజన పదార్థముల ప్రమాణము కూడ పెరుగవలసినదే కదా; అంతేకాదు, మంచితరహా భోజనముకొరకు చేయు యత్నమువలన వివిధ రకములగు పదార్థములేగాక, ఇంకను ఎక్కువ బరువుగల వస్తుసముదాయము నుత్పత్తి చేయుటయో, విదేశములనుండి కొనుగోలు చేసుకొనుటయో తప్పనిసరికదా! కావున భోజన పదార్థములనుత్పత్తి ముందునకు దూకవలసి యున్నది.

మానవులకుగాని, పరిశ్రమలకుగాని కావలయు వివిధ వస్తు సంపుటినుత్పత్తి చేయునది తల్లి భూమియేగదా. సాగులాయకు యగుభూమి యంతయు పరిమిత సంఖ్యగల వ్యక్తుల స్వామ్యములో యున్నచో, అఖిలపజీవమగు రీతిని, పంటల నభివృద్ధి చేయుటకు సాధ్యమగునా, కాదా యనునదియే పునాది సమస్య సాధ్యముకాదని అనుభవము చెప్పుచున్నది వ్యవసాయ యోగ్యమగు భూమిపైన నేడు నిర్భరులైన వారి సంఖ్య అన్ని విధములుగను, అన్ని తరగతులలోను కూడ తగ్గవలెను. వ్యవసాయేతర వృత్తుల ప్రాధాన్యము పెరుగవలెను.

ఒకే వ్యక్తి యొక్కస్వామ్యములో చాలా భూమి యుండరాదు. అందరకు సమానముగా పంట భూమిని పంచవలెనన్న పొలములు చీలికలై, పేలికలై, వ్యవసాయోత్పత్తినే తుదిమట్టము చేయగలవు. ఒకరికే చాల విస్తృతమైన భూమియున్న, ఆ భూసాధుడు పొలమునంతను, కన్నులతోనైన చూడజాలడు. అట్టి భూమినాతడు, ఇతరులకు కౌలుకిచ్చి, కాలుపై కాలువైచుకొని కూర్చుండును, లేదా, పాలికావులు, సముద్ధారులద్వారా వ్యవసాయము చేయ సంకల్పించి, పరిశీలవలేని కారణమున పండినంతవరకే మంచి పంటగా భావించుకొనును. చాల భూమియున్న ఆ వ్యక్తికి, ఎకరాకు ఎంత తక్కువ పండినను మొత్తపు రాబడి హెచ్చుగా నుండును. ఈ రెండు పరిస్థితులును దేశమున కరిష్టదాయకములు. ఉత్పత్తి ద్వారా పొందిన అభివృద్ధి పెరుగుచున్న జనాభాకు సరిపోదు కదా. ప్రతి యకరమునకు పండించగలిగినంత పదార్థము కూడ పండింపబడదు. అప్పుడు మన దురదృష్ట మేమనవలెను? మన దేశములో, ఎకరాకు సగటు ధాన్యము పంట 700 పౌనులగుటయేమి? జపానీయులు మనకంటే ఉన్నత శరీరులా, బుద్ధి కుశలతగలవారా? వారి పంట భూములకు వైపము ఎక్కువసారము కల్పించినాడా, లేక ఎక్కువ అనుభవమున్నదా? ఏమియు కావు.

మన ఉత్పాదన శక్తి పెరుగవలెనన్న నాలుగు మార్గములున్నవి.

1 నీటి పారుదల ఏర్పాటులు, మంచి వనరుల అభివృద్ధి,

2. ఎరువుల సరఫరా, భూసారస్వభావములనుబట్టి యెట్టి తరహా ఎరువులనుపయోగించవలెనను నిర్ణయము.

3. మంచిరకము విత్తనములు

4. వ్యవసాయోత్పత్తిలోపాల్గొను, భూస్వామి, కౌలుదారు కూలీలమధ్య శాసన రీత్యా యేర్పడదగు సంబంధ బాంధవ్యము.

భూసంస్కరణ చిత్రములో ఆఖరున చెప్పిన విషయమే ప్రాముఖ్యత వహించును. గత 10 సంవత్సరములకాలములో మనదేశములో నన్ని రాష్ట్రములోను, చాల భూసంస్కరణ శాసనములు చట్టబద్ధమైనవి. ఆంగ్లేయుల పరిపాలనలో ప్రభుత్వములకు వ్యవసాయదారులకు మధ్య ఉద్భవిల్లిన లేక పుష్టింపబడిన దళారి వర్గములు చాలవరకు నేడు మన మధ్యలేవు జమీందారులు, జాగీర్దారులు, మొఖాసాదారులు, ఇంకను యెన్ని యో పేర్లతో నుండెడి దళారీలు నేడు కానరారు. కాని యింకను భూస్వామ్యము కలిగి వ్యవసాయ వృత్తిలో పాల్గొనకుండా, పంటలోని భాగమును తమ వాటాగా ఆదాయము పొందువారు పలువురున్నారు. శ్రమ రహితముగా పొందుచున్న యీ ఆదాయమును వారనుభవించుట వలన, దేశములో చెమటోడ్చి కృషిచేయు వారికి ఆదాయములో హెచ్చుభాగము నష్టమగుచున్నది. అన్ని వృత్తులవలెనే వ్యవసాయములో గూడ హెచ్చుపెట్టుబడి వలననే ఉత్పత్తి, తత్ఫలితముగ హెచ్చు ఆదాయము రాగలదు. స్వయముగా పొలము వెళ్ళి వ్యవసాయములో పాల్గొను వారికిగల శ్రద్ధ, భూమ్యాదాయము మీద నమ్ముకొన్న వారికి వుండజాలదు. మరియు సాంఘిక ఆర్థిక పరిస్థితులవలన భూస్వామ్యము, వికేంద్రీకృతమగుటకు బదులు, కేంద్రీకృతమగుచున్నది. ఈ పద్ధతి దేశాభ్యుదయకరము కాదు. పరిశీలమున ఋషులు, భూస్వామ్యమై ప్రవచించిన ఋక్కులు ప్రామాణ్యములైనను, ఆచరణ యోగ్యములు కాజాలకున్నవి. వేదకాలమున కొన్ని లక్షల జనాభాను మాత్రము కలిగియుండెడి మనదేశము నేడు 40 కోట్ల ప్రజలకు నివాసమగుచున్నది. ఆహార విహార నియమములు సడలిన యీ రోజులలో, ఆధునికారోగ్య పరిస్థితుల నిర్మాణవలన, మరణముల సంఖ్య తగ్గి సజీవములైన జన్మములు పెరుగుచున్నవి. ప్రతిసాలున నికరముగా మన జనాభా 50-60 లక్షలసంఖ్యతో యభివృద్ధి చెందుతున్నది. ఉన్నవారికి, పుట్టేవారికి కావలసిన భోజన పదార్థముల ప్రమాణము కూడ పెరుగవలసినదే కదా; అంతేకాదు, మంచితరహా భోజనముకొరకు చేయు యత్నమువలన వివిధ రకములగు పదార్థములేగాక, ఇంకను ఎక్కువ బరువుగల వస్తుసముదాయము నుత్పత్తి చేయుటయో, విదేశములనుండి కొనుగోలు చేసుకొనుటయో తప్పనిసరికదా! కావున భోజన పదార్థములనుత్పత్తి ముందునకు దూకవలసి యున్నది.

మానవులకుగాని, పరిశ్రమలకుగాని కావలయు వివిధ వస్తు సంపుటినుత్పత్తి చేయునది తల్లి భూమియేగదా. సాగులాయకు యగుభూమి యంతయు పరిమిత సంఖ్యగల వ్యక్తుల స్వామ్యములో యున్నచో, అఖిలపజీవమగు రీతిని, పంటల నభివృద్ధి చేయుటకు సాధ్యమగునా, కాదా యనునదియే పునాది సమస్య సాధ్యముకాదని అనుభవము చెప్పుచున్నది వ్యవసాయ యోగ్యమగు భూమిపైన నేడు నిర్భరులైన వారి సంఖ్య అన్ని విధములుగను, అన్ని తరగతులలోను కూడ తగ్గవలెను. వ్యవసాయేతర వృత్తుల ప్రాధాన్యము పెరుగవలెను.

ఒకే వ్యక్తి యొక్కస్వామ్యములో చాలా భూమి యుండరాదు. అందరకు సమానముగా పంట భూమిని పంచవలెనన్న పొలములు చీలికలై, పేలికలై, వ్యవసాయోత్పత్తినే తుదిమట్టము చేయగలవు. ఒకరికే చాల విస్తృతమైన భూమియున్న, ఆ భూసాధుడు పొలమునంతను, కన్నులతోనైన చూడజాలడు. అట్టి భూమినాతడు, ఇతరులకు కౌలుకిచ్చి, కాలుపై కాలువైచుకొని కూర్చుండును, లేదా, పాలికావులు, సముద్ధారులద్వారా వ్యవసాయము చేయ సంకల్పించి, పరిశీలవలేని కారణమున పండినంతవరకే మంచి పంటగా భావించుకొనును. చాల భూమియున్న ఆ వ్యక్తికి, ఎకరాకు ఎంత తక్కువ పండినను మొత్తపు రాబడి హెచ్చుగా నుండును. ఈ రెండు పరిస్థితులును దేశమున కరిష్టదాయకములు. ఉత్పత్తి ద్వారా పొందిన అభివృద్ధి పెరుగుచున్న జనాభాకు సరిపోదు కదా. ప్రతి యకరమునకు పండించగలిగినంత పదార్థము కూడ పండింపబడదు. అప్పుడు మన దురదృష్ట మేమనవలెను? మన దేశములో, ఎకరాకు సగటు ధాన్యము పంట 700 పౌనులగుటయేమి? జపానీయులు మనకంటే ఉన్నత శరీరులా, బుద్ధి కుశలతగలవారా? వారి పంట భూములకు వైపము ఎక్కువసారము కల్పించినాడా, లేక ఎక్కువ అనుభవమున్నదా? ఏమియు కావు.

మన ఉత్పాదన శక్తి పెరుగవలెనన్న నాలుగు మార్గములున్నవి.

1 నీటి పారుదల ఏర్పాటులు, మంచి వనరుల అభివృద్ధి,

2. ఎరువుల సరఫరా, భూసారస్వభావములనుబట్టి యెట్టి తరహా ఎరువులనుపయోగించవలెనను నిర్ణయము.

3. మంచిరకము విత్తనములు

4. వ్యవసాయోత్పత్తిలోపాల్గొను, భూస్వామి, కౌలుదారు కూలీలమధ్య శాసన రీత్యా యేర్పడదగు సంబంధ బాంధవ్యము.

భూసంస్కరణ చిత్రములో ఆఖరున చెప్పిన విషయమే ప్రాముఖ్యత వహించును. గత 10 సంవత్సరములకాలములో మనదేశములో నన్ని రాష్ట్రములోను, చాల భూసంస్కరణ శాసనములు చట్టబద్ధమైనవి. ఆంగ్లేయుల పరిపాలనలో ప్రభుత్వములకు వ్యవసాయదారులకు మధ్య ఉద్భవిల్లిన లేక పుష్టింపబడిన దళారి వర్గములు చాలవరకు నేడు మన మధ్యలేవు జమీందారులు, జాగీర్దారులు, మొఖాసాదారులు, ఇంకను యెన్ని యో పేర్లతో నుండెడి దళారీలు నేడు కానరారు. కాని యింకను భూస్వామ్యము కలిగి వ్యవసాయ వృత్తిలో పాల్గొనకుండా, పంటలోని భాగమును తమ వాటాగా ఆదాయము పొందువారు పలువురున్నారు. శ్రమ రహితముగా పొందుచున్న యీ ఆదాయమును వారనుభవించుట వలన, దేశములో చెమటోడ్చి కృషిచేయు వారికి ఆదాయములో హెచ్చుభాగము నష్టమగుచున్నది. అన్ని వృత్తులవలెనే వ్యవసాయములో గూడ హెచ్చుపెట్టుబడి వలననే ఉత్పత్తి, తత్ఫలితముగ హెచ్చు ఆదాయము రాగలదు. స్వయముగా పొలము వెళ్ళి వ్యవసాయములో పాల్గొను వారికిగల శ్రద్ధ, భూమ్యాదాయము మీద నమ్ముకొన్న వారికి వుండజాలదు. మరియు సాంఘిక ఆర్థిక పరిస్థితులవలన భూస్వామ్యము, వికేంద్రీకృతమగుటకు బదులు, కేంద్రీకృతమగుచున్నది. ఈ పద్ధతి దేశాభ్యుదయకరము కాదు. పరిశీ

కేంద్రీకరోడ్డు పరిశోధనాసంస్థ ఎడ్లబళ్ళు పోయే మార్గాలకు సంబంధించిన సమస్యలు మొదలుకొని పెద్ద పెద్ద రహదారులకు సంబంధించిన సమస్యల వరకు అన్నిరకాల సమస్యలను పరిశీలిస్తోంది. సంస్థలోని కార్యకర్తలు కొత్తఫాయిలో ప్రయోగాత్మకంగా వేసిన రోడ్డును పరిశీలించడం ఈ పైచిత్రంలో చూడవచ్చును.

ప్రకటన

జిల్లా మరియు సెషన్స్‌జడ్జికోర్టు- నల్గొండ,
కేస్ నెం. 39/2/1958

శ్రీ విఠల్‌రావు కోరట్‌కర్,
జిల్లా మరియు సెషన్సుజడ్జి, నల్గొండ సమక్షమున,
పార్టీలు- శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి,
వెర్స్ :-

కార్యదర్శి, ఆర్థికశాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము హైద్రాబాద్.
విషయము:- వారసత్వపుహక్కుకొరకుదరఖాస్తు (రైల్వేవాటాలు)
సూర్యాపేట తాలూకారావులపల్లిగ్రామవాస్తవ్యుడగు శ్రీ వెంకటరామ నరసింహారెడ్డి 20 వ ఆజూర్ 1846 ఫసలీనాడు పై గ్రామములో తనిపోగా ఆయనకుగల రైల్వేవాటా రు. 1000 విలువగలది తనకు పంక్రమింపజేయవలసినదని, వారసత్వపు సర్టిఫికటు తనకు ఇప్పించవలసినదనీ, తాను ఆయన పెద్దకుమారుడననీ శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి ఆర్థికశాఖ కార్యదర్శి మండి పై వాటాధనము రావలెనని దరఖాస్తు పెట్టుకున్నారు.

కనుక ఇందుమూలముగా తెలియజేయడమేమనగా పైన చెప్పిన కీర్తిశేషులైన వెంకట రామనరసింహారెడ్డిగారికి గల రైల్వే వాటాధనము పై ఎవరికైన ఏవిధమైన హక్కుఉన్న యెడల స్వయముగాగాని లేక వకీలు ద్వారాగాని 6-1-1958 తేదీనాడు పై కోర్టులో హాజరయి వారిహక్కును నిరూపించుకోవచ్చును. లేనిచో పరోక్షమున ఈ కేసు విచారించి తీర్మానించబడును.

ఈ ప్రకటన కోర్టు ముద్రతోను, నా ఆమోదముతోను 1958 డిశంబరు 19 వ తేదీనాడు ఇవ్వబడినది.

బై ఆర్డర్:
(సం) బి. పూర్ణయ్య
సూపరింటెండెంటు
జిల్లా మరియు సెషన్సుకోర్టు నల్గొండ.

కావలి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో
అసలు 289 E. P. 154
1958 58

వాదులు- K. అప్పావు- వగయిరా
ప్రతివాదులు 1. అప్పాలయతిరాజులు నాయుడు.
2. అప్పాల సుభద్రాబాయి-
3. అప్పాల నాగభూషణం నాయుడు.
4. అప్పాల నారాయణస్వామి నాయుడు.
5. అప్పాల శంకరయ్య నాయుడు.

యీ నెల మీరు అరుమాసంల డిక్రికాకీగాను డిక్రిపెడ్యూలుఅస్తిని వేలం వేయించమని కోరియున్నారు. శేలు సోటి సుకున్ను వేలంలో వాదులు పాటలు పెట్టుకొనుటకు పర్మిషన్‌కున్ను 15-1-59 కి వాయిదా వేయబడియున్నది. యిందువిషయమై ఆ తేదీవలను వున్న యెడల వాయిదా రోజు కోర్టుకు హాజరై తెలుకోవలశినది లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

యం. వెంకటనారాయణరావు
వాది అడ్వకేటు.

వేలం అమ్మకము

దిగువ పేర్కొనబడిన వివరముల ప్రకారము సౌత్‌చాందా ఫారెస్టు డివిజన్ యొక్క కాలిన ఆకులను 1959 జనవరి 14 & 15 తేదీలలో, బొంబాయి రాష్ట్రములోని సౌత్‌చాందా డివిజన్, డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ కార్యాలయములో ప్రతిరోజు ఉ॥ 11-0 గం॥ నుండి వేలం వేయబడును.

(1) ధాబారేంజ్ యొక్క రెండుఆకుల 1 నుండి 8 యూనిట్లు
(2) మార్కండరేంజ్ యొక్క ,, ,, 9 నుండి 12 యూనిట్లు
(3) భద్రగర్ రేంజ్ యొక్క ,, ,, నెం. 20 యూనిట్
(4) ఆహేరి, రేవనపల్లి రేంజ్‌ల యొక్క ,,, 22, 24 నుండి 27 యూనిట్లు
(5) సిరొంచ రేంజ్ యొక్క ,, ,, 28 నుండి 33 యూనిట్లు.
(6) నాందేడుజిల్లా రాజూరా రేంజ్ ,, ,, 34 నుండి 39 యూనిట్లు.

పూర్తి వివరములకు దిగువ కార్యాలయముతో సంప్రదించండి:

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
చాందా తే॥ 8-12-58 సౌత్‌చాందా డివిజన్.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd at the Golkonda Press Hyderabad A P.

శ్రీ ఆయుర్వేద ధర్మవైద్యశాల
కంజరగూడెం

నికింపాడు, డిసెంబర్ 28

కంజరగూడెం, నికింపాడు లో స్థాపితమైన శ్రీ ఆయుర్వేద ధర్మవైద్యశాల ధర్మకర్తలును మరియు కార్యనిర్వాహక అధ్యక్షులగు శ్రీ అమ్మనలోలు రాజయ్య యీ విధంగా తెల్పుచున్నారు:-

స్థానిక వర్తక ప్రముఖులగు కీ॥ శే॥ గోపిసెట్టిరత్నయ్యశ్రేష్ఠిగారు మరియు సేట్ ముకుందాసు బన్సీలాల్ మలానీ గార్లచే నిర్మింపబడిన భవనమునందు ఈ ఆయుర్వేద ధర్మ వైద్యాలయము సక్రమముగ ప్రజాసేవ చేయుచున్నది.

ఈసంవత్సరమువైద్యాలయములో ఔషధసేవ నొందినవారి మొత్తం సంఖ్య 49,982 ఇందు నూతనరోగుల సంఖ్య 8.692. పాతరోగుల సంఖ్య 35,290. ఇందు పురుషులు 9126; స్త్రీలు, 8462; శిశువులు 17702.

ఈ సంవత్సరమున మొత్తము ఆదాయము రూ. 2538-16 న॥ పై. ఇందు పురప్రముఖులు ఇచ్చు మాసచందాల మూలమున రూ. 764-40; ధర్మపెట్టె మూలమున రూ. 6-75; నికింపాడు మునిసిపల్ కార్పొరేషన్ వారిపాంపత్సరికచందా రూ.100; ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు రూ. 1104-00 నగదును మరియు రూ. 84-97 విలువగల ఔషధములను ఇచ్చినారు. ఇంటికాడుగ రూ. 90-00 విరాళములు రూ. 16; వడ్డీ మూలమున రూ. 396-48; తదితర ఆదాయము రూ. 0-56 న. పై.

మొత్తము ఈ సంవత్సరము ఖర్చు రూ. 2060-61; ఇందు ఔషధములకు రూ. 876-86; జీతములు రూ. 1600-22; చిల్లరఖర్చులు రూ.84-53; ఈ నివేదిక కాలములో ఖర్చు కంటే ఆదాయము రూ. 502-55 అధికము. దీని మొత్తము ఆస్తి అనగా భవన స్థలము, భవనము, వైద్యాలయములో నున్న వస్తువులు; ఎలక్ట్రిక్ సామానులు శ్రీ అమ్మనలోలు రాజయ్య శ్రేష్ఠిగారి వద్దనున్న జమతో కలిపి రూ. 36,456-21 న. పై. ప్రజాసేవ జేయుటలోనే లోపము జరుగకుండ ఖర్చులు అన్ని పొదుపుగను, జాగ్రత్తగను చేయుటచే సగటున రోగి 1 కి నాలుగు నయాపైసలు ఖర్చైనవి.

ప్రస్తుత సమయములో వర్తకుల ఆర్థిక పరిస్థితులు సక్రమముగా లేనందున, చందాల రూపముగ వచ్చేఆదాయము చాలా తగ్గినది. ఆంధ్రప్రభుత్వము వారు నెలకు రూ. 80 న్ని మరియు మునిసిపల్ కార్పొరేషన్ వారు సంవత్సరమునకు రూ. 100 గ్రాంటునుయిచ్చుచున్నారు. ఈసంస్థను యింకను వృద్ధిగావింప వలయును.

భూమి అక్రమ చట్టం అమలు

హైద్రాబాద్, డిసెం 28

1959 జనవరి 15వ తేదీనుండి మదరాసు భూమి ఆక్రమణల - ఆంధ్రప్రదేశ్ విస్తరణ సవరణ- చట్టంలోని అన్ని నిబంధనలు అమలులోకి వస్తాయని ప్రభుత్వం ప్రకటించింది. చట్టంలోని 1 వ సెక్షన్ లోగడనే అమలులోకి వచ్చింది.

పెద్ద కమతములు లేకున్న, పెట్టుబడులుండవన్న విమర్శకు జవాబు, సహకార వ్యవసాయ పద్ధతి, కష్టైకన్న, కష్టైలకట్ట, సహజముగ బలవత్తరమన్న పెద్దలవాక్కు యీ వాదనకు కూడ బలము.

1959 సంవత్సరమునకు దరిగాయున్నాము- మనదేశములో, భూసంస్కరణల విషయములో రాబోవు సంవత్సరము విశ్వవిఖ్యాతి గాంచగలదు- పేర్కొన్న సమస్యలన్నియు, సంస్కరణములుగా రూపొంది, చట్టబద్ధములై, కడు గడ్డు సమస్య యని పేరొందిన యీ పద్మవ్యూహము భేధింపబడి, గ్రామీణ ప్రాంతములు సస్యఫలదాయకములై అన్నాతురులకు అన్నమొసంగి, తల్లి భారతి విశ్వవిఖ్యాతయై విరాజిల్లుగాక.

పంచదార విడుదల

న్యూఢిల్లీ, డిసెం 28

1958-59వ సంవత్సరపు పంట కాలపు ఉత్పత్తిలోంచి 1,65.000 టన్నుల పంచదారను అమ్మకానికి భారత ప్రభుత్వం విడుదల చేసిందని చక్కెర, వనస్పతిలశాఖ డైరెక్టరేటు యీవాళ ఒక పత్రికా ప్రకటనచేసింది.

ఉత్తర ప్రదేశ్, ఉత్తర బీహారు, పంజాబులలోని ఫ్యాక్టరీల విషయంలో అమ్మకం ధర యీ నెల 22వ తేదీన భారత ప్రభుత్వం చేసిన ప్రకటనలో నిర్ణయించిన ధరకంటే మించరాదని కూడా ఆపత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

.....

జీప్ గ్రుద్దుకొనడంవల్ల గాయాలు

హైద్రాబాద్, డిసెంబర్ 28

ఇండియన్ లిఫ్‌టాబాక్స్ డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్‌కి చెందిన జీపు భద్రాచలానికి 12 మైళ్ల దూరంలోగల తోటపల్లి గ్రామంవద్ద ఒకనికి గుద్దుకొనడంవల్ల అతను తీవ్రంగా గాయపడినాడు. భద్రాచలం ఆస్పత్రిలో ఈతను చేర్చబడినాడు. పోలీసు దర్యాప్తు ఈ సందర్భంగా సాగుచున్నది.

భద్రాచలంలో ముక్కోటి

హైద్రాబాద్, డిసెంబర్ 28

ముక్కోటి ఏకాదశినాడు భద్రాచలంలో శ్రీ సీతారాముల వారిని దాదాపు 6 వేలమందియాత్రికులు సేవించుకొన్నారు. ఫీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ మరియు స్కౌట్లు యాత్రికులకు తగు ఏర్పాట్లు చేశారు. శ్రీయుతులు కోటగిరి కొండలరావు వి. సీతారామరావు భద్రాచలం దేవాలయ మరమ్మతుకై రు. 1116 సమర్పించుకొన్నారు.

నాగమనాయని కుంట

హైద్రాబాద్, డిసెం 28

నెల్లూరుజిల్లా ఉదయగిరి తాలూకాలో నర్రవాడ శివారు గుడివారి పాలెం వద్దగల నాగమనాయని కుంటను అభివృద్ధిచేసేపథకానికి రు. 11900 లేక ప్రత్యక్ష పరోక్ష ఖర్చులు పహారు- 13535 అంచనాలను ప్రభుత్వం మంజూరు చేసింది. 5 కిస్తీలకు మించకుండా ఎకరానికి రు. 200ల వంతున ముందుగా వసూలుచేసే షరతుతో యీ పథకం మంజూరయింది.

.....

బియ్యం, పిండిమరల కనీస వేతనాల సంఘం

హైద్రాబాద్, డిసెం 28

ఆంధ్రప్రదేశ్ బియ్యం, పిండిమిల్లుల కనీస వేతనాల సంఘం డిసెంబరు 22 వ తేదీన సమావేశమై మిల్లు యజమానులకూ, కార్మికులకూ, వారిసంఘములకూ ప్రత్యేకంగా ప్రశ్నావళి జారీ చేయాలని నిశ్చయించారు. దీనిద్వారా సమాచారం సేకరించిన తరువాత ఇతర ముఖ్యవిషయాలను ప్రజలనుండి గ్రహించదానికై సంఘ సభ్యులు రాష్ట్రములో పర్యటిస్తారు.

.....

ట్రేడ్ యూనియన్‌ల రిజిస్టరి

హైద్రాబాద్, డిసెం 28

దిగువ పేర్కొన్న ట్రేడ్ యూనియన్‌లు భారత ట్రేడ్ యూనియన్‌ల చట్టం క్రింద రిజిస్టరుచేయబడినవి:

జిల్లా మోటారు వర్కర్‌ల యూనియన్ కర్నూలు, అధ్యక్షుడు శ్రీ టి-కె-ఆర్- శర్మ, సాధారణకార్యదర్శి శ్రీ పి- హనుమంతరావు. స్టోన్ హౌస్ కూలీలసంఘం, నెల్లూరు, అధ్యక్షుడు శ్రీ జి. సీతారామిరెడ్డి, సాధారణ కార్యదర్శి శ్రీ యస్. కృష్ణయ్య. ఆంధ్రప్రదేశ్ కార్మికసేవాసమితి కేంద్రం వర్కర్‌ల యూనియన్, మంగళగిరి, అధ్యక్షుడు శ్రీ గుత్తారాజా రావు, కార్యదర్శి శ్రీ శ్యామల వెంకటేశ్వర రావు.

విశాఖపట్టణం పాల సప్లయి యూనియన్‌ను కొన్నివరికరాలుకొనుక్కొనుటకై రు. 8970 లు సబ్సిడిని, రు. 5980 ల ఋణాన్ని ప్రభుత్వము మంజూరు చేసింది.

వరంగల్‌లో భగవత్ గీతాజయంత్యుత్సవములు

వరంగల్, డిసెం 28

భగవద్గీతా ప్రచారక పరిషత్సేవాదళపక్షమున

వరంగల్ నగరంలో ఈ నెల 19,20,21,22 లలో గీతాజయంత్యుత్సవములు అత్యంత వైభవంగా నిర్వహింపబడినవి. శుక్రవారం ఉదయం 4-30 గంటలనుండి గీతాగ్రంథములను ఊరేగింపుతో సహస్రనామ సంకీర్తనముతోను, భజనజంత్రీలు మారుమ్రోగుచుండగా వందలాది ప్రజలు వెంటరాగా సన్నిధిలేరి గ్రంథారాధనము విశ్వరూపసేవ జరిగియుండెను.

వరుసగా మూడు దివసములు 6 అధ్యాయముల చొప్పున సమష్టి గీతాధ్యయనము జరిగియుండెను ఇందు నగరంలోని అన్ని వర్గములవారు పాల్గొని యుండిరి. సాయంత్రము గీతాజయంత్యుత్సవ మహోత్సవములకు శ్రీ చెరకు శాంతయ్య (పురపాలక సంఘ అధ్యక్షులు) అధ్యక్షత వహించిరి. శ్రీ చాగంటిభాస్కర లింగశాస్త్రి, శ్రీనచ.శాస్త్రాచార్యులు, శ్రీ ప్రమోదగణేశలాల్, శ్రీ బోవెల లక్ష్మీనృసింహాచార్యులు, శ్రీ అమరవాది వెంకట వరసింహాచార్యులుగార్లు "మానవ సర్వస్వము-గీతాశాస్త్రము" సబ్జక్టుపై చక్కగా ఉపన్యసించిరి.

శ్రీ వి. రామచంద్రంగారి సితార కచ్చేరీతో నాటక సమావేశము ముగిసెను.

శనివారం 20వ తేదీన సుప్రభాతాను సంధానము మరియుయథావిధి గీతాధ్యయనముజరిగెను. సాయంత్రం 7-30లకు శ్రీ విశ్వనాథ వెంకటేశ్వర శాస్త్రిగారి అధ్యక్షతలో శ్రీ జె. లక్ష్మీనారాయణ, శ్రీ చిలుకమర్రి రామానుజాచారి, శ్రీహరి రాధాకృష్ణమూర్తిశాస్త్రిగార్ల ఉపన్యాసములు జరిగియుండినవి.

ఆదివారం 21వ తేదీన యథావిధి సుప్రభాతసేవలో పాల్గొనక జనంచే కిటకిటలాడుచుండెను. సుమారు రెండు వేలజనము సమష్టి సహస్రనామార్చనలో పాల్గొని యుండెను. గీతాజయంత్యుత్సవము శ్రీ ముడుంబై రామానుజాచార్యులవారి అధ్వర్యంలో ఆరాధనాదికము జరిగియుండెను. ప్రజలుభగవత్సేవలో గీతాప్రచారమున కై కామకల నొసగు సందర్భంలో శ్రీ వేల్లెల్ల వైకుంఠంగారి భార్య తమచేతి బంగారు గాజునొకటి గీతాప్రచారమునకు వినియోగించుట ముఖ్యంగా గమనించ తగియున్నది.

సౌ॥ చిరంజీవి అక్కరాజు మంగమ్మగారి వాయిలెన్ అనంతరం కవి శేఖర శ్రీ విశ్వనాథ వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతలో కవిసమ్మేళనము జరిగియుండెను. ఆచార్య శ్రీ చందా కాంతయ్యగారు గీతపై కావ్యములు రచించిన వివిధ ధార్మిక ప్రవక్తలచిత్రపటావిష్కరణములోపాటు పరిషత్ స్థాపకులైన శ్రీ శ్రీమన్నారాయణ జియ్యర్ స్వామివారి చిత్రపటావిష్కరణమును గావించిరి. శ్రీ చిలుకమర్రి రామానుజాచార్యులు, శ్రీహరి రాధాకృష్ణమూర్తిశాస్త్రి, శ్రీ అమరవాది వెంకట నరసింహాచార్యులు, శ్రీ బోవెల లక్ష్మీనృసింహాచార్యులు, శ్రీహరిరామలింగశాస్త్రి, శ్రీ నచ. రఘునాథాచార్యులస్వామి, శ్రీ జనార్దనాచార్యులు గార్లు పాల్గొనిరి. శ్రీ ఓలేటి శ్రీరంగాచార్యులగారి వీణ, శ్రీ తిరుపతయ్యగారి మృందగము, శ్రీ వేముల వీరన్నగారివయిలెన్‌తో నాటకకార్యక్రమము ముగిసినది.

ఇందు భాగవతము దశమ స్కంధము పూర్తి వ్రాతపరీక్షలు. పద్య పఠనము, భగవద్గీత 18 అధ్యాయములు, 9 అ. 6.అ. 3అ. కంఠస్థము చేసిన పరీక్షార్థులు, గీత బుర్రకథ పోటీపరీక్షలు జరిగినవి; ఇందు వందకుపైబడి పరీక్షార్థులు పాల్గొనిరి. గీ. 18 అ. బంగారు పతకము శ్రీ రేచర్ల లక్ష్మీనారాయణకు, 9 అ. గీత బంగారు పతకము శ్రీ వేముల భారతికి, 6 అ. భగవద్గీతకు బంగారు పతకము శ్రీ వే